RNI No. TELTEL/2023/85185

# తెలంగాణ గవాక్షం

సమస్త సమాచార వీక్షణం
సాయంకాలం దినపత్రిక
Website: www.gawaksham.com Mobile: 9849 444 181, 8686 666 222 E-mail: editor@gawaksham.com
సంపుటి: 2 ‖ సంచిక : 191 ‖ బుధవారం ‖ 20-11-2024 ‖ పేజీలు : 8 ‖ వెల : రూ.3




## కాళోజీ కళాక్షేత్రంలో ఫస్ట్ ప్రోగ్రాం

అలరించిన కవి సమ్మేళనం

3లో

# ముమ్మాటికీ వంచన సభే!

- హన్మకొండలో కాంగ్రెస్ సభపై సిరికొండ విమర్శలు
- హామీల అమలులో సర్కారు చేతులెత్తేసిందని ఆరోపణలు
- పిట్టల దొరకు మించిపోయాడని ముఖ్యమంత్రిపై వ్యాఖ్యలు
- మహిళలకు సీఎం క్షమాపణ చెప్పాలని మాజీ స్పీకర్ డిమాండ్



**గవాక్షం, హన్మకొండ :**
సీఎం రేవంత్‌రెడ్డి పిట్టలదొరను మించిపోయాడని మాజీ స్పీకర్, మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి ఘాటుగా విమర్శించారు. హన్మకొండలో మంగళవారం జరిగిన కాంగ్రెస్ సభ విజయోత్సవ సభ కాదని, వంఛన సభ అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ సభ, సీఎం ప్రసంగం తీరుపై స్పందించిన సిరికొండ బుధవారం హన్మకొండలోని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించి, ఘాటు వ్యాఖ్యలు చేశారు. 'నిన్న హన్మకొండలో కాంగ్రెస్ జరిపింది ముమ్మాటికీ వంచన సభ రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేతులు ఎత్తేసింది. తెలంగాణ ప్రజానీకానికి చేసిన, చేస్తున్న ద్రోహానికి ప్రత్యేకించి మహిళలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి. ఆరు గ్యారెంటీల్లో

మిగతా 2వ పేజీలో...



# రాజన్న సన్నిధిలో సీఎం రేవంత్!

- వేములవాడను సందర్శించిన సీఎం రేవంత్‌రెడ్డి
- శ్రీరాజరాజేశ్వరుడికి కోడె మొక్కు చెల్లింపు
- ఆలయంలో స్వామివారికి ప్రత్యేక అర్చనలు
- దర్శనానంతరం పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శ్రీకారం



**గవాక్షం, రాజన్న సిరిసిల్ల :**
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం వేములవాడను సందర్శించారు. శ్రీరాజరాజేశ్వరుడిని దర్శించుకున్నారు. ఆయన వెంట పలువురు మంత్రులు కూడా రాజన్న దేవాలయాన్ని సందర్శించుకున్నారు. ఆలయ మర్యాదలతో మంత్రులకు స్వాగతం పలికారు. అనంతరం సీఎం రేవంత్ కోడె మొక్కు చెల్లించుకున్నారు. ఆలయంలోకి ప్రవేశించిన సీఎం నందీశ్వరుడి కొమ్ముల నుంచి రాజరాజేశ్వరుడిని దర్శించుకున్నారు. ప్రత్యేక అర్చనలు చేశారు. అలాగే దేవాలయంలో ఇతర దేవతామూర్తులను దర్శించుకుని పూజలు ఆచరించారు. అనంతరం స్వామి వారి తీర్థప్రసాదాలు, ఆశీర్వచనాలు స్వీకరించారు. ఆ తర్వాత ఆలయంలోని ధర్మగుండం వద్ద రూ.76కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అటు తర్వాత రూ.236 కోట్లతో మిడ్ మానేరు రిజర్వాయర్ భూ నిర్వాసితులకు 4696 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి

మిగతా 2వ పేజీలో...



## జార్ఖండ్‌లో మావోయిస్టుల విధ్వంసం

- ఎన్నికల వేళ రాష్ట్రంలో అలజడి
- లతేహార్ జిల్లాలో వాహనాలకు నిప్పు

జార్ఖండ్‌లో బుధవారం రెండో దశ అసెంబ్లీ పోలింగ్ జరుగుతున్నది. అయితే ఆ ఎన్నికలకు పోలింగ్ ప్రారంభించక ముందే.. మావోయిస్టులు చిలరేగి పోయారు.ఒకేసారి అయిదు ట్రక్కులకు నిప్పు పెట్టారు.

2లో

# ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ అమలుపై సీరియస్!

- అధికారులకు డిప్యూటీ సీఎం భట్టి ఉపదేశం
- రీసెర్చ్ యూనిట్ ద్వారా అధ్యయనం చేయాలని సూచన
- ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి నిధుల సమీక్షలో వెల్లడి



**గవాక్షం, హైదరాబాద్ :**
ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని సీరియస్ గా తీసుకొని అమలు చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి నిధులపై 32 శాఖల పనితీరుపై సుదీర్ఘంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. శాఖల వారీగా కేటాయించిన నిధులు, చేసిన ఖర్చు, గత ఎడాది ఖర్చు చేయకుండా మిగిలిపోయిన నిధులు తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎస్సీ , ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం ప్రకారం అన్ని శాఖల్లో ఒక విధానాన్ని ఏర్పాటు చేసుకోవాలని... అమలుకు సపోర్ట్ యూనిట్ ఇప్పటికే ఉంటే ఇబ్బంది లేదు, లేని పక్షంలో సపోర్ట్ యూనిట్ ఏర్పాటు చేసుకోవాలని ఈ విషయంలో నిర్లక్ష్యం చేయకూడదని తెలిపారు. అన్ని శాఖల్లో సబ్ ప్లాన్ చట్టం ప్రకారం నిధులు ఖర్చు అవుతున్నది లేనిది ఇకనుంచి ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ పర్యవేక్షిస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. సబ్ ప్లాన్ చట్టం అమలుపై సెస్ ఇప్పటివరకు సమర్పించిన నివేదికలు అధ్యయనం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆర్థిక శాఖలో ప్రత్యేకంగా రిసర్చ్ సెంటర్ ఏర్పాటుచేసి ప్రత్యేక పథకాల రూపకల్పన చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి నిధుల ఖర్చుపై అన్ని శాఖలు 30 రోజుల్లో నివేదిక ఇవ్వాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు కోరారు. గిరిజన తండాలకు త్రీ ఫేస్ విద్యుత్ సరఫరా

మిగతా 2వ పేజీలో...

## ఆటో ప్రయాణికులకు అండగా 'అభయ' యాప్!

మహిళలు, చిన్నారుల రక్షణపై సిద్దిపేట పోలీసులు దృష్టి



3లో



## స్కూల్ బస్సు బోల్తా

ఐదుగురు చిన్నారులకు గాయాలు

2లో



## భలే కుక్క!

- భద్రత సిబ్బందికి చుక్కలు!
- సీఎం వేములవాడ పర్యటనలో విచిత్రం

3లో



## ఓయూకు పొన్నాల ఫౌండేషన్ విరాళం!

- పూర్వ విద్యార్థి, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ప్రకటన
- గోల్డ్ మెడల్స్ బహూకరణకు రూ.5.50లక్షలు అందజేత

3లో

# ఎన్‌హెచ్ నిర్మాణాల్లో వేగం పెంచండి

- అధికారులకు మంత్రి కోమటిరెడ్డి ఆదేశం
- రహదారులే రాష్ట్ర ప్రగతికి వెన్నెముక అని వెల్లడి
- ఎన్‌హెచ్‌ల నిర్మాణంపై సెక్రటేరియట్‌లో సమీక్ష



**గవాక్షం, హైదరాబాద్ :**
గత ప్రభుత్వం పదేండ్లలో జాతీయ రహదారుల నిర్మాణాల గురించి పట్టించుకోకపోవడంతో రాష్ట్రంలో జాతీయ రహదారుల అభివృద్ధి కుంటుపడి ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆవేదనవ్యక్తం చేశారు. అధికారులు గతాన్ని పక్కనపెట్టి జాతీయ రహదారి నిర్మాణ పనులను పరుగులు పెట్టించాలని ఆదేశించారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికి జాతీయ రహదారుల నిర్మాణాలను ఆపొద్దని.. తాను 24 గంటలు అందుబాటులో ఉంటానని, ఏ చిన్న సమస్య వచ్చినా నా దృష్టికి తీసుకురావాలని అధికారులకు చెప్పారు. బంజారహిల్స్ లోని మంత్రుల నివాస సముదాయంలో జాతీయ రహదారులపై నిర్వహించిన సమీక్షలో మంత్రి పై వ్యాఖ్యలు చేశారు. విజయవాడ- నాగ్ పూర్ సెక్షన్ (ఎన్.హెచ్.-163జీ) కి సంబంధించి నిర్వహించిన సమీక్షలో.. నాలుగు వరుసలుగా నిర్మిస్తున్న ఎన్.హెచ్.-163జీ గ్రీన్ ఫీల్డ్ రహదారికి సంబంధించి 8 ప్యాకేజీలు అవార్డు అయ్యాయని, 300 కిలోమీటర్లున్న ఈ రహదారిని మెగా ఇంజనీరింగ్ సంస్థ నిర్మిస్తున్నదని.. భూసేకరణలో ఎదురవుతున్న ఇబ్బందుల దృష్ట్యా.. నిర్మాణ సంస్థ పనులు చేయడంలో జాప్యం జరుగుతుందని ఎన్.హెచ్.ఏ.ఐ ఆర్ఓ శివశంకర్, ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగేశ్వర్ రావు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన మంత్రి మెగా సంస్థ యాజమాన్యంతో మాట్లాడి.. భూసేకంణకు ఇబ్బందులు లేనిచోట, ఇప్పటికే భూసేకరణ చేసిన ప్రాంతాల్లో పనులను మొదలు పెట్టాలని చెప్పారు. త్వరలోనే మంచిర్యాల, వరంగల్, ఖమ్మం జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసి భూసేకరణను వేగవంతం చేసేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. హైదరాబాద్ - డిండి (ఎన్.హెచ్. 765) కి సంబంధించి 85 కిలోమీటర్లున్న రహదారి

మిగతా 2వ పేజీలో...

# లక్నవరం పర్యాటకులకు స్వర్గధామం..

- రాష్టాన్ని పర్యాటక ప్రాంతంగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యం.
- పర్యాటక ప్రాంతాలలో పర్యటించి మానసిక ఉల్లాసాన్ని పొందండి.
- లక్నవరంలో మూడో ద్వీపం అందుబాటులోకి వచ్చింది
- 7 కోట్లతో నిర్మించిన మూడవ ఐల్యాండ్‌ను ప్రారంభించిన మంత్రులు జూపల్లి, సీతక్క

4లో



# బీఆర్ఎస్ పాలన శిలాఫలకాలకే పరిమితం



- ప్రతిపక్షాలపై ఎంపీ డా.కడియం కావ్య ఫైర్
- అభివృద్ధి పేరుతో 7 లక్షల కోట్లు అప్పు చేసిన ఘనత
- బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో వరంగల్ అభివృద్ధి కుంటు
- జిల్లా అభివృద్ధిని చూసి ఓర్వలేక పిచ్చికూతలంటూ ఆగ్రహం

4లో

RNI No. TELTEL/2023/85185
తెలంగాణ గవాక్షం
సమస్త సమాచార వీక్షణం
సాయంకాలం దినపత్రిక
Website: www.gawaksham.com Mobile: 9849 444 181, 8686 666 222 E-mail: editor@gawaksham.com

# జార్ఖండ్‌లో మావోయిస్టుల విధ్వంసం

## ఎన్నికల వేళ రాష్ట్రంలో అలజడి.. లతేహర్ జిల్లాలో వాహనాలకు నిప్పు



**గవాక్షం, స్టేట్‌బ్యూరో :**
జార్ఖండ్‌లో బుధవారం రెండో దశ అసెంబ్లీ పోలింగ్ జరుగుతున్నది. అయితే ఆ ఎన్నికలకు పోలింగ్ ప్రారంభించక ముందే.. మావోయిస్టులు చిలరేగి పోయారు.ఒకేసారి అయిదు ట్రక్కులకు నిప్పు పెట్టారు. లతేహర్ జిల్లాలో ఈ ఘటన జరిగింది. హెరాంజ్ పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న లాత్ అటవీ ప్రాంతంలో రాత్రి 1.30 నిమిషాలకు ఈ ఘటన జరిగినట్లు పోలీసులు చెప్పారు. లతేహర్‌లో బొగ్గు ప్రాజెక్టు వద్ద రవాణా కోసం వాహనాలకు నిప్పు పెట్టారు. బొగ్గును ఖాళీ చేసి తిరిగి వస్తున్న ట్రక్కులకు నిషేధిత జార?ండ్ ప్రస్తుతి కమిటీ నిప్పు పెట్టినట్లు తెలిసింది. ఘటన పట్ల విచారణకు ఆదేశించారు. వాహనాలను దగ్ధం చేసిన కేసులో తనిఖీలు చేపడుతున్నట్లు ఎస్పీ కుమార్ గౌరవ్ తెలిపారు. సంఘటనా స్థలం వద్ద కరపత్రాలను వదలి వెళ్లారు. ట్యూబ్డ్ కోల్ ప్రాజెక్టు వద్ద పనులు సాగాలంటే తమతో చర్చలు జరపాలని ఆ కరపత్రంలో మావోయి స్టులు పేర్కొన్నట్లు ఎస్పీ తెలిపారు.



# స్కూల్ బస్సు బోల్తా

## ఐదుగురు చిన్నారులకు గాయాలు

**గవాక్షం, నాగర్‌కర్నూల్ :**



ప్రమాదవశాత్తు స్కూల్‌బస్సు బోల్తాపడిన సంఘటన నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలంలో బుధవారం చోటు చేసుకుంది. ఉదయం 20మంది విద్యార్థులను ఎక్కించుకుని వెళ్తున్న బస్సు ట్రాక్టర్ ఢీకొట్టినట్లు తెలుస్తోంది. అదుపుతప్పిన బస్సు పంట పొలాల్లోకి దూసుకెళ్లి బోల్తాపడింది. ఈ ఘటనలో ఐదుగురు చిన్నారులకు గాయాలయ్యాయి. వారిని ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించారు.

# ఇక 62 ఏళ్లకు రిటైర్‌మెంట్!

- కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు వయస్సు పెంపు
- తాజాగా ఆమోదించిన కేంద్ర కేబినెట్

**గవాక్షం, స్టేట్‌బ్యూరో :**
న్యూఢిల్లీ: కేంద్ర ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 60 నుంచి 62 ఏండ్లకు కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకున్నది. అనుభవజ్ఞులైన ఉద్యోగుల సేవలను ఎక్కువ కాలం పొందడం వల్ల పరిపాలన మెరుగు పడుతుందని కేంద్రం భావిస్తుది. వాస్తవానికి ఉన్న ఖాళీలను భర్తీ చేయకుండా మరోవైపు ఇప్పుడున్న ఉద్యోగుల పదవీవిరమణ వయస్సు పెంచటంపై నిరుద్యోగుల్లో సర్వత్రా ఆగ్రహం వ్యక్తం అవుతోంది. ఈ ప్రతిపాదన చాలా కాలంగా కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్నది. మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికలకు ముందుగా కేంద్ర క్యాబినెట్ సమావేశంలో ఆమోదం పొందటం గమనార్హం. ఈ నిర్ణయం ఏప్రిల్ 1, 2025 నుంచి అమల్లోకి వస్తుంది.



# ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ అమలుపై సీరియస్!

మొదటిపేజీ తరువాయి..
కావాలన్న డిమాండ్ ఉన్న నేపథ్యంలో అధికారులు ఆ మేరకు చర్యలు చేపట్టాలన్నారు. మరో మూడు నెలల్లో ఆర్థిక సంవత్సరం ముగుస్తున్న నేపథ్యంలో.. వచ్చే ఆర్థిక సంవత్సరంలో అమలు చేసేందుకు అన్ని శాఖల అధికారులు మంచి పథకాలను సిద్ధం చేసుకుని ఆర్థిక శాఖకు నివేదిక సమర్పించాలన్నారు. ఇది ఇందిరమ్మ రాజ్యం, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం గత కాంగ్రెస్ తి ప్రభుత్వం హయాంలోనే వచ్చింది. ఈ పథకం అమలుపై ప్రజా ప్రభుత్వం స్పష్టంగా ఉంది. గత ప్రభుత్వ చర్యల మూలంగా పదేళ్లపాటు అర్హులైన వారు లబ్ధి పొందలేకపోయారు మీ ద్వారా ఆ వర్గాలకు చేయూతను ఇవ్వాలని కోరారు. స్పెషల్ సిఎస్ వికాస రాజ్, ప్రిన్సిపల్ సెక్రటరీ ఫైనాన్స్ సందీప్ కుమార్ సుల్తానియా, ఎస్టీ వెల్ఫేర్ సెక్రెటరీ శరత్, ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్సీ వెల్ఫేర్ శ్రీధర్, ఇరిగేషన్ సెక్రటరీ రాహుల్ బొజ్జ, సిడిఎమ్ఏ కమిషనర్ శ్రీదేవి, ఆర్టీసీ ఎండి సజ్జనార్ తదితరులు పాల్గొన్నారు.ప్రైవేటు ఇంటర్, డిగ్రీ కళాశాల సమస్యల పట్ల సానుకూలంగా ఉన్నాం

# ఉత్సాహంగా ఆటలు

## రెండోరోజూ అంతర్ కళాశాలల క్రీడా పోటీలు

**గవాక్షం, హైదరాబాద్ :**
ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో విద్యార్థుల అంతర్ కళాశాలల క్రీడలు



మరియు ఆటల పోటీలు రెండవ రోజు ఉత్సాహభరితంగా కొనసాగుతున్నాయి. ఈ పోటీలలో 11 కళాశాలకు చెందిన దాదాపు 450 మంది క్రీడాకారులు పాల్గొని వారి ప్రతిభను కనబరుస్తున్నారు. ఇందులో భాగంగా రెండవ రోజు వివిధ క్రీడలను నిర్వహించారు. ఫుట్ బాల్ మరియు వాలీబాల్ క్రీడలో అశ్వరావుపేట మరియు రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల విద్యార్థులు, బాల్ బ్యాడ్మింటన్ లో అశ్వరావుపేట వ్యవసాయ కళాశాల



మరియు సంగారెడ్డి అగ్రికల్చర్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు సెమీఫైనల్ కి చేరుకున్నారు. బాలికల విభాగంలో వాలీబాల్ లో రాజేంద్రనగర్, టెన్నికాయిట్ లో జగిత్యాల మరియు అశ్వరావుపేట, టేబుల్ టెన్నిస్ లో అశ్వరావుపేట వ్యవసాయ కళాశాల విద్యార్థినులు సెమీఫైనల్ కి చేరుకున్నారు. ఈ క్రీడల్ని కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ సి. నరేంద్ర రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించబడుతున్నాయి.

# ముమ్మాటికీ వంచన సభే!

మొదటిపేజీ తరువాయి..
మొదటిది మహాలక్ష్మి గ్యారెంటీ ..ఇందులో భాగంగా మహిళలకు ప్రతీ నెల రూ.2500 ఇస్తామన్నారు... నేటికీ ఆ ఊసే లేదు.. నెలకు 2500 చొప్పున రమారమి 50 లక్షల మంది మహిళలు అనుకున్న ఈ ప్రభుత్వం వారికి ఎగ్గొట్టిన రఖం 15 వేల కోట్ల రూపాయలు. 18 సం పైబడి, చదువుకొనే ప్రతీ యువతికి ఎలక్ట్రిక్ స్కూటర్ల అందజేత అన్నారు, ప్రస్తావన లేదు. ప్రతి నిరుపేద ఆడబిడ్డ వివాహానికి లక్ష ఆర్థిక సహాయంతో పాటూ, ఇందిరమ్మ కానుక తులం బంగారం అన్నారు... ఎక్కడా ఇచ్చిన దాఖలాలు లేవు. బతుకమ్మ పండుగకు చీరలు లేవు. వీటితో పాటు మహిళలకు ఇచ్చిన అనేక హామీలను విస్మరించారు. ప్రభుత్వ నెల వారి ఖర్చు 30 వేల కోట్లు, ఆదాయం 18 వేల 500 కోట్లని స్వయంగా ముఖ్యమంత్రి గారే ప్రకటించడంటే పరోక్షంగా ఇచ్చిన హామీలు నిలబెట్టుకోలేమని, కొనసాగుతున్న పథకాలు కూడా కొనసాగించలేమని చెప్పడమే. ఇది తీవ్రమైన ద్రోహం. బీఆర్ఎస్ పాలనలో 10 సంవత్సరాల కాలంలో చేసిన అప్పు నాలుగు



లక్షల 25 వేల కోట్లు మాత్రమే, చేసిన అప్పుతో అన్ని రంగాలలో ఉత్పాదకతను ఇబ్బడిముబ్బడిగా పెంచి, సంపద సృష్టించి తెలంగాణ ప్రజలకు సంపదను పంచి, దేశంలో అగ్రగామి రాష్ట్రంగా నిలబట్టగా, కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండానే 11 మసాల కాలంలో 85 వేల కోట్ల అప్పులు చేయడం రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఘోర వైఫల్యానికి, అవగాహన రాహిత్యానికి, అనుభవ రాహిత్యానికి నిదర్శనం. అధిష్టానం అపాయింట్మెంట్ నిరాకరిస్తున్నది.. సహచర మంత్రుల్లో మీ పట్ల అసహనం, రాష్ట్ర ప్రజల్లో వ్యతిరేకత, దీనికి తోడు సొంత నియోజకవర్గంలో ప్రజల తిరుగుబాటు వెరసి ముఖ్యమంత్రులను మార్చే అలవాటున్న కాంగ్రెస్ సంస్కృతి ఇక నీ పదవి తుమ్మితే ఊడే ముక్కే.. ఇంత దీన స్థితిలో ఉన్న నువ్వా కేసిఆర్‌ను విమర్శించేది. నీ పార్టీ ఒకనాటి అగ్ర నాయకుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి, నీ రాజకీయ గురువు చంద్రబాబు నాయుడులను ఎదురించి నిలబడ్డ పోరాట యోధుడు కేసిఆర్...25 సంవత్సరాల కాలంలో తెలంగాణ నలుమూలల వటవృక్షంలా వేళ్లానుకున్న నాయకున్ని మొలకెత్తనివ్వవా! పిట్టల దొరకు నీకు తేడా లేదని తెలంగాణ ప్రజలు నవ్వుకుంటున్నారు, అసహ్యించుకున్నారు...' అని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# ఎన్‌హెచ్ నిర్మాణాల్లో వేగం పెంచండి

మొదటిపేజీ తరువాయి..
పనుల అలైన్ మెంట్ కాపీని అధికారులు మంత్రికి సమర్పించారు. 2 వరుసల నుంచి 4 వరుసలకు అప్ గ్రేడ్ చేస్తున్న ఈ బ్రౌన్ ఫీల్డ్ రహదారినిపై.. ఒకటి రెండు రోజుల్లో ముఖ్యమంత్రిగారితో సమావేశం ఏర్పాటు చేసి అలైన్ మెంట్ ను ఫైనల్ చేస్తామని.. వెంటనే డీపీఆర్ సిద్ధం చేసి పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఖమ్మం - దేవరపల్లి (ఎన్.హెచ్.365జీజీ) గ్రీన్ ఫీల్డ్ రహదారి రివ్యూలో.. 4 వరుసలుగా నిర్మిస్తున్న రహదారి పనుల్లో నాణ్యత ప్రమాణాలను ప్రతీరోజు పరీక్షించాలని.. ఏదైనా నాణ్యతాలోపం ఉంటే సంబంధిత సంస్థపై కఠినచర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. 90 కిలోమీటర్లున్న ఈ రహదారి పనులు ఇప్పటికే 60 % నుంచి 70% పూర్తయ్యాయని మంత్రికి వివరించిన అధికారులు.. అందుకు సంబంధించిన ఫోటోలను మంత్రికి చూపించారు. 2025 మే లేదా జూన్ కల్లా పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.. అధికారులకు తేల్చిచెప్పారు. 6 వరుసలుగా నిర్మిస్తున్న.. కర్నూల్ - రాయచూర్ (ఎన్.హెచ్-150సీ) గ్రీన్ ఫీల్డ్ రహదారి రెండు ప్యాకేజీలుగా పనులు జరుగుతున్నాయిని.. ఇందులో ఒక ప్యాకేజీ 38 కిలోమీటర్లు మరో ప్యాకేజీ 38 కిలోమీటర్లుగా ఉన్నాయని.. మొదటి ప్యాకేజీ పనులు వచ్చే యేడాది మే-జూన్ కల్లా పూర్తవుతాయని, రెండవ ప్యాకేజీలో టన్నెల్స్ వంటి నిర్మాణాలు ఉన్నందున ఈ పనులు 2025 డిసెంబర్ కల్లా పూర్తవుతాయని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ పనులను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఇక హైదరాబాద్ మన్నెగూడ జాతీయ రహదారి పనులకు సంబంధించిన రివ్యూలో.. కొంత బ్రౌన్ ఫీల్డ్, మరికొంత గ్రీన్ ఫీల్డ్ గా 45 కిలోమీటర్ల పొడవుతో నిర్మిస్తున్న హైదరాబాద్ - మన్నెగూడ (ఎన్.హెచ్-163) రహదారి పనులు అవార్డు అయ్యాయని.. 15 రోజుల క్రితం పనులు ప్రారంభించిన విషయం మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. 2 వరుసల నుంచి 4 వరుసలుగా అప్ గ్రేడ్ చేస్తున్న ఈ రహదారిపై అనేక ప్రమాదాలు జరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని.. పనులను మరింత స్పీడప్ చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. హైదరాబాద్ - నాగ్ పూర్ (ఎన్.హెచ్ 44) కు సంబంధించిన పనుల పురోగతిపై అధికారులను ఆరా తీసిన మంత్రి 17 కిలోమీటర్లు మరియు 10 కిలోమీటర్లున్న రెండు ప్యాకేజీల గురించి మరియు హైదరాబాద్ బెంగళూర్ (ఎన్.హెచ్ 44) జాతీయ రహదారి పరిధిలో 12 కిలోమీటర్లున్న మూడో ప్యాకేజీ పనులు ఎక్కడి వరకు వచ్చాయని అడిగి తెలుసుకున్నారు. అయితే, రోడ్ వైడెనింగ్, ఫ్లైఓవర్ల నిర్మాణాల్లో భూసేకరణ ప్రధాన అడ్డంకిగా మారిందని అధికారులు మంత్రి దృష్టికి తెచ్చారు. వెంటనే స్పందించిన మంత్రి.. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ తో మాట్లాడి భూసేకరణకు ఉన్న అడ్డంకులపై చర్చించి.. సమస్యను పరిష్కరిస్తానని చెప్పారు. 4 వరుసల నుంచి 6 వరుసలుగా విస్తరిస్తున్న ఈ రహదారులు హైదరాబాద్ రాకపోకలు సాగించే ప్రయాణికులకు ట్రాఫిక్ ఇబ్బందుల నుంచి తక్షణ ఉపశమనం కలిగిస్తాయని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. హైదరాబాద్ - విజయవాడ (ఎన్.హెచ్-65) పై బ్లాక్ స్పాట్ల పనులు జరుగుతున్నాయని, వాటిని పూర్తి చేయడా నికి ఇంకా రెండు సంవత్సరాల కాలపరిమితి ఉందని అధికారులు మంత్రి దృష్టికి తీసుకురాగా.. రోజు పదుల సంఖ్యలో ప్రమాదాలు జరిగి ప్రయాణికులు ప్రాణాలు పోగట్టుకుంటున్నారని.. కాలపరిమితి వంటి అంశాల గురించి ఆలోచించకుండా పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. జాతీయ రహదారులు రాష్ట్ర ప్రగతికి వెన్నముకవంటివని.. వాటి విషయంలో ఎక్కడా అలసత్వానికి తావులేకుండా పనులు చేపట్టాలని సూచించారు. భూసేకరణ, అటవీ అనుమతులు, బన్యన్ ట్రీల తొలగింపు వంటి అంశాలను సీరియస్ గా తీసుకొని పనిచేయాలని సూచించారు. ప్రతీవారం జాతీయ రహదారుల నిర్మాణ పనుల పురోగతిపై నివేదిక ఇవ్వాలని ఎన్.హెచ్. అధికారులను ఆదేశించారు.



# రాయపర్తి ఎస్‌బీఐని సందర్శించిన సీపీ ఝా

- దొంగతనం జరిగిన తీరు పరిశీలన
- దర్యాప్తుపై పోలీసులకు పలు సూచనలు

**గవాక్షం, రాయపర్తి :**



వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో ఎస్.బి.ఐ బ్యాంక్ సీనిఫక్కి లో జరిగిన భారీ చోరీ కి సంబంధించి దర్యాప్తులో భాగంగా చోరీ జరిగిన సంఘటన స్థలాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా చోరీ జరిగిన తీరుపై పోలీస్ కమిషనర్ డీసీపీలు రాజామహేంద్ర నాయక్, షేక్ సలీమా, రవీందర్, క్రైం ఏసీపీ భోజరాజు, ఏసీపీ నర్సయ్య, ఇతర పోలీస్ అధికారులతో కలసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. దర్యాప్తు విధానంపై పోలీసులకు పలు సూచనలు చేశారు.



# రాజన్న సన్నిధిలో సీఎం రేవంత్!

మొదటిపేజీ తరువాయి..
శ్రీకారం చుట్టారు. 166 కోట్లతో ప్రభుత్వ వైద్య కళాశాల పాస్టర్ బ్లాక్ నిర్మాణ పనులకు, రూ.50 కోట్లతో వేములవాడ పట్టణంలో నూలు డిపో నిర్మాణం, రూ.47 కోట్ల 85 లక్షలతో మూల వాగు నుంచి రాజన్న ఆలయం వరకు రోడ్డు విస్తరణ, రూ.42 కోట్లతో రుద్రంగి మండలంలో అడ్వాన్స్ టెక్నికల్ సెంటర్ నిర్మాణానికి శంకుస్థాపన, రూ.3 కోట్ల 80 లక్షలతో వేములవాడ పట్టణంలో మురుగు కాల్వ పనులు, వీర్నపల్లిలో కోటియాగాలు లక్షలతో పిహెచ్‌సి నిర్మాణం, మేడిపల్లిలో రూ.5 కోట్లతో జూనియర్ కళాశాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే, రూ.28 కోట్లతో నిర్మించిన జిల్లా పోలీస్ కార్యాలయం, వేములవాడలో కోటి 45 లక్షలతో నిర్మించిన జిల్లా గ్రంథాలయ భవనం, రూ.4 కోట్ల 80 లక్షలతో నిర్మించిన వర్కింగ్ ఉమెన్ హాస్టల్ భవనాన్ని ప్రారంభించారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు భూ సేకరణకు 5 కోట్ల, కాళేశ్వరం ప్యాకేజీ 9 పనులకు 11 కోట్ల 79 లక్షలు విడుదల చేశారు.





# ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ పాయిజన్!

- మాగనూర్ స్కూల్‌లో మధ్యాహ్న భోజనం విషతుల్యం
- పలువురు విద్యార్థులకు అస్వస్థత.. 8 మంది సీరియస్

**గవాక్షం, నారాయణపేట :**
నారాయణపేట జిల్లా మాగనూరు జెడ్పీ హైస్కూలులో ఫుడ్ పాయిజన్ సంఘటన చోటుచేసుకుంది. బుధవారం స్కూల్‌లో అందించిన మధ్యాహ్న భోజనం తిని వందమంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వీరిలో 8మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. వాంతులు, విరేచనాలతో బాధపడుతున్న విద్యార్థులను ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా, చికిత్స అందిస్తున్నారు. ఈ సంఘటనతో విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనలో మునిగిపోయారు. జరిగిన సంఘటనపై విచారణ జరిపించాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. కాగా, ఇటీవల రాష్ట్రంలో పలు హాస్టళ్లలో కూడా విషతుల్య ఆహారంతో పలువురు అస్వస్థతకు గురయ్యారు. వరుస సంఘటనలో విద్యార్థుల సంక్షేమం పట్ల సర్కారు తీరుపై ప్రజల్లో ఆగ్రహం వెల్లువెత్తుతోంది. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపంతోనే వంటల నిర్వాహకులు ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

# రెండు రోజుల జాతీయ సదస్సు



**గవాక్షం, హన్మకొండ :**
కాకతీయ విశ్వవిద్యాలయం సోషియాలజీ విభాగ అధ్వర్యం లో నవంబర్ 28 %-% 29 తెదీల్లో రెండు రోజుల జాతీయ సదస్సు నిర్వహిస్తునట్లు విభాగాధిపతి, సెమినార్ డైరెక్టర్ ఆచార్య టి. శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. అందుకు సంబందించిన గోడ పత్రిక ను వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.ప్రతాప్ రెడ్డి బుధవారం ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి, డాక్టర్ మామిడాల ఇస్తారి, డాక్టర్ కే.అయిలయ్య, డాక్టర్ ఎం.స్వర్ణలత, డాక్టర్ పుల్లా రమేష్, తో పాటు విభాగ ఒప్పంద అధ్యాపకులు పాల్గొన్నారు.


జనరల్
బుధవారం
20 నవంబర్ 2024
3
RNI No. TELTEL/2023/85185
తెలంగాణ గవాక్షం
సమస్త సమాచార వీక్షణం
సాయంకాలం దినపత్రిక
Website: www.gawaksham.com Mobile: 9849 444 181, 8686 666 222 E-mail: editor@gawaksham.com




# మత్తు పదార్థాల నివారణకు పటిష్టమైన చర్యలు

- భద్రాద్రి కొత్తగూడెంలో పోలీసులు ప్రత్యేక దృష్టి
- పాఠశాలలు, కళాశాలలో అవగాహన సదస్సులు




**గవాక్షం, భద్రాద్రి కొత్తగూడెం :**
జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలోని పాఠశాలలు మరియు కళాశాలలలో విద్యార్థిని,విద్యార్థులకు మత్తు పదార్థాల వినియోగం వలన వాటిల్లే నష్టాల గురించి అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగింది.చాలామంది యువత మత్తుకు బానిసలై తమ అమూల్యమైన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని,మత్తు వలన విచక్షణ కోల్పోయి ప్రమాధాలకు గురవ్వడం,చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడడం చేస్తున్నారని, అలాంటివారిలో మార్పు తీసుకురావడానికి పోలీస్ శాఖ తరపున అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఈరోజు ఒక ప్రకటనలో వెల్లడించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలను వినియోగించడం ద్వారా యువత భవిష్యత్తు నాశనం కాకూడదనే సదుద్వేశంతో పోలీస్ శాఖ తరపున ఇలాంటి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని తెలిపారు.అదే విధంగా పాఠశాలలు మరియు కళాశాలలో ర్యాగింగ్ వంటి చర్యలకు ఎవరైనా పాల్పడితే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని,జిల్లాలోని అన్ని స్కూళ్ళు,కళాశాలలో యాంటీ ర్యాగింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు.ప్రభుత్వ నిషేధిత గంజాయి అక్రమ రవాణా చేసినా,విక్రయించినా,వినియోగించడం లాంటి కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.ఆ దిశగా పటిష్టమైన ప్రణాళికతో జిల్లాలోని పోలీసు అధికారులు పనిచేస్తున్నారని తెలిపారు.మత్తు పదార్థాల అక్రమ రవాణా గురించి ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలని జిల్లా ప్రజలను కోరారు.




# యుజిసి ఛైర్మన్‌ను కలిసిన జానయ్య

**గవాక్షం, స్టేట్‌బ్యూరో :**
న్యూఢిల్లీ పర్యటనలో ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య బుధవారం యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ చైర్మన్ డాక్టర్ జగదీశ్వర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు జాతీయ విద్యా విధానం యొక్క ప్రాధాన్యత, ఆవశ్యకతపై చర్చించారు. జాతీయ విద్యా విధానంపై ఉన్న పలు అపోహలను డాక్టర్. జగదీశ్వర్ ఈ సందర్భంగా నివృత్తి చేశారు. అలాగే భవిష్యత్తు అవసరాల కనుగుణంగా వ్యవసాయ విద్యాలయం నిర్మాణంపై కూడా డాక్టర్. జగదీశ్వర్ పలు సూచనలు చేశారు. వచ్చేనెల 20వ తేదీన జరగనున్న వ్యవసాయ విశ్వవిద్యాలయం వజ్రోత్సవాలలో పాల్గొనవలసిందిగా ప్రొఫెసర్ జానయ్య చేసిన విన్నపానికి డాక్టర్ జగదీశ్వర్ సానుకూలంగా స్పందించారు. తాను ఈ కార్యక్రమంలో పాల్గొంటానని హామీ ఇచ్చారు. అలాగే వ్యవసాయ విశ్వవిద్యాలయం క్యాంపస్ లో నూతనంగా నిర్మించ తలపెట్టిన బాలికల వసతి గృహ నిర్మాణానికి యు జి సి తమవంతు సహకారాన్ని అందిస్తుందని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. అలాగే ఇరువురి మధ్య తమ చిన్ననాటి



జ్ఞాపకాలను నెమరు వేసుకొని.. తమ గ్రామంలో తాము గడిపిన రోజులను వారు గుర్తు చేసుకున్నారు. యూజీసీ చైర్మన్ డాక్టర్ జగదీశ్వర్ మరియు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య లది నల్గొండ జిల్లాలోని మామిడాల గ్రామం కావటం విశేషం.

# భలే కుక్క!

- భద్రత సిబ్బందికి చుక్కలు!
- సీఎం వేములవాడ పర్యటనలో విచిత్రం

**గవాక్షం, రాజన్న సిరిసిల్ల :**
కుక్క ఎక్కడి నుంచి, ఎలా వచ్చిందో గానీ.. ఏకంగా సీఎం రేవంత్‌రెడ్డి హెలీప్యాడ్ ప్రదేశానికి రావడం కాసేపు అందరినీ కలవరానికి గురిచేసింది. భద్రతా సిబ్బంది, పోలీసులకు టెన్షన్ పుట్టించింది. కొంతసేపటికి అక్కడి నుంచి అది వెళ్లిపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. బుధవారం సీఎం వేములవాడ పర్యటనలో ఈ విచిత్ర సంఘటన చోటుచేసుకుంది. వేములవాడలోని శ్రీరాజరాజేశ్వరస్వామిని సీఎం రేవంత్‌రెడ్డి, పలువురు మంత్రులు దర్శించుకున్నారు. అనంతరం పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అన్ని కార్యక్రమాలు ముగిశాక తిరిగి వెళ్లేందుకు వేములవాడలో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ వద్దకు సీఎం, మంత్రి ఉత్తమ్‌కుమార్, మరికొందరు చేరుకున్నారు. హెలీక్యాప్టర్ కూడా ఎక్కారు. కొద్ది క్షణాల్లో హెలీక్యాప్టర్ టేకాఫ్ తీసుకుంటుందనగా కుక్క ఒక్కటి హెలీప్యాడ్ సమీపంలో ప్రత్యక్షమైంది. అది ఎటు పరుగులు తీస్తుందోనని అక్కడ ఉన్న భద్రతా సిబ్బంది, పోలీసులు, ప్రజల్లో టెన్షన్ మొదలైంది. కొద్దిసేపు అక్కడే తచ్చాడిన కుక్క.. ఆ ప్రాంతం నుంచి వెళ్లిపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. మొత్తంగా ఆఖరి నిమిషంలో కుక్క అందరినీ హడలెత్తించడం కాసేపు చర్చనీయాంశంగా మారింది.




# ఆటో ప్రయాణికులకు అండగా 'అభయ' యాప్!

- మహిళలు, చిన్నారుల రక్షణపై సిద్దిపేట పోలీసులు దృష్టి
- ఆటో ప్రయాణంపై సురక్షితమనే నమ్మకం కలిగించాలి
- సిద్దిపేట జిల్లాలోని ఆటోలకు అభయ అప్ అనుసంధానం
- ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ పాటించాల్సిందే..
- పరిమితిలోపే ప్రయాణికులను ఎక్కించుకోవాలి
- ఆటోవాలాలకు సీపీ డాక్టర్ బి.అనురాధ సూచనలు



**గవాక్షం, సిద్దిపేట :**
ప్రయాణికుల సురక్షిత, భద్రత కోసం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ఆటో రిక్షాల సర్వీసెస్ వాహన యాజమాన్యం నుండి అవసరమైన డాక్యుమెంట్లు,సమాచారం సేకరించి డిజిటలైజ్ చేసిన తర్వాత క్రోడీకరించిన సమాచారంను "అభయ యాప్" పై టాక్సీ సేఫ్ అప్ క్యూ ఆర్ కోడ్ రూపంలో తీసుకువచ్చి బుధవారం పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. సిద్దిపేట పట్టణ ఆటో డ్రైవర్లుఆటో డ్రైవర్లుకు అభయ యాప్ కోడ్, పేపర్లు అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సిద్దిపేట పట్టణానికి చుట్టుపక్కల మండలాల నుండి ఇతర జిల్లాల నుండి అనునిత్యం వివిధ ప్రాంతాల నుండి వేలాది మంది ప్రయాణికులు వస్తారని వారి రక్షణ దృష్ట్యా సిద్దిపేట పట్టణంలో ఈరోజు 1250 ఆటో అభయ యాప్ స్టిక్కరింగ్ చేయడం జరిగిందన్నారు. మిగతా ఆటోలకు త్వరలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఇల్లాలో ఉన్న ప్రతి ఆటోకు అభయ క్యూఆర్ కోడ్ తప్పకుండా అతికించాలని సూచించారు. పోలీస్ వారు అందించే అభయ యాప్ స్టిక్కర్‌ను డ్రైవర్ వెనుక సీట్ కు ఏర్పాటు చేసుకోవాలని, ఆటోలో సురక్షితంగా ప్రయనిస్తున్నామనే నమ్మకం ప్రయాణికులకు కల్పించాల్సిన బాధ్యత డ్రైవర్లదేనని పేర్కొన్నారు. ఆటోలో ప్రయాణిస్తున్న సమయంలో అసురక్షితంగా భావించే ఏదైనా పరిస్థితిని సంఘటనలను ఎదుర్కొన్నపుడు ఆటోకి ముద్రించిన "క్యూఆర్ కోడ్"ను స్కాన్ చేయాలని స్కాన్ చేయగానే వెంటనే డ్రైవర్ ఫోటో, వివరాలతో పాటుగా వాహనంకి సంబంధించిన వివరాలు వస్తాయి స్కాన్ చేసిన వ్యక్తి ఫోన్ నెంబర్ యాప్ లో ఎంట్రీ చేసి ట్రేస్ ద లొకేషన్ అని ఎంట్రీ చేయగానే వాటితో పాటుగా ఎమర్జెన్సీ కాల్, ఎమర్జెన్సీ కంప్లైంట్ ఆప్షన్స్ రావడం జరుగుతుందన్నారు. ఎమర్జెన్సీ కాల్ లేదా టెక్స్ట్ రూపంలో స్పందించినప్పుడు ప్రయాణికులు ప్రయాణిస్తున్న ప్యాసింజర్‌వాహనం యొక్క లైవ్ లొకేషన్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ కి వెళ్తుంది ఆటోలో ఎక్కినప్పటి నుండి దిగేంతవరకు కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా మానిటర్ చేయడం జరుగుతుంది. కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా సమీపంలో ఉన్న పోలీసులు అక్కడికి చేరుకొని తగు రక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఆటోలో ఎక్కిన మహిళలు ప్యాసింజర్లు ఆటో ఎక్కే ముందు క్యూఆర్ కోడ్ స్కాన్ చేసుకోవాలి ఆటో డ్రైవర్ వివరాలు నెంబర్ తో యుక్తంగా వస్తాయి ఆటోలో ఏదైనా విలువైన వస్తువులు మరిచిపోతే వెంటనే ఆటోను ట్రేస్ అవుట్ చేసి అప్పగించడానికి వీలుంటుంది. గతంలో ఆటో డ్రైవర్ ఏదైనా పోలీస్ కేసులో ఇన్వాల్వ్మెంట్ అయి ఉంటే క్యూఆర్ కోడ్ స్కాన్ చేయగానే థిస్ ఆటో నాట్ సేఫ్ అనే రెడ్ సిగ్నల్ వస్తుంది ఇది ప్రయాణికులకు సేఫ్ జర్నీ చేయడానికి చాలా ఉపయోగపడుతుంది. ఆటో డ్రైవర్లు ఏదైనా నేరాలకు పాల్పడిన చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన సిసి కెమెరాల ద్వారా కూడా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చు ఆటోలో ప్రయాణిస్తున్నప్పుడు డ్రైవర్ ప్రయాణికులతో అసభ్యకరంగా ప్రవర్తించిన,ర్యాష్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్,హిట్ అండ్ రన్ చేసిన ఈ అప్ ద్వారా కంప్లైంట్ చేయవచ్చు. అదేవిదంగా ప్రయాణికులు వారు ప్రయాణిస్తున్న వాహనం కి రేటింగ్ కూడా ఇవ్వవచ్చు అన్నారు. ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ ట్రాఫిక్ నియంత్రణలో భాగస్వామ్యం కావాలని, ఆటో లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని సూచించారు.

## ఆటో డ్రైవర్లకు కూడా సేఫ్

ఆటోను ఎవరైనా దొంగలించిన సీసీ కెమెరాల ద్వారా గుర్తుపట్టి ఆటో వెనుక ఉన్న క్యూఆర్ కోడ్ స్కాన్ చేయగానే ఆటో ఎక్కడ ఉంది లొకేషన్ ఎక్కడికి వెళుతున్నది కూడా కనుక్కోవచ్చు ఆటోను త్వరగా పట్టుకోవడానికి ఉపయోగపడుతుంది. ఏదైనా ఒక ఆటో డ్రైవర్ చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలకు పాల్పడితే ఆ ఆటో డ్రైవర్ ను వెంబడే గుర్తించవచ్చు. అభయ యాప్ 50 రూపాయలతో యాక్సిడెంట్ డెత్‌కు లక్ష రూపాయల ఇన్సూరెన్స్ ఇన్సూరెన్స్ డ్రైవర్ కు వర్తిస్తుంది. జిల్లాలో ఉన్న ఆటో డ్రైవర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అందరూ అభయ యాప్ స్టిక్కర్ వేసుకోవాలని పోలీస్ కమిషనర్ సూచించారు.అభయ అప్ రుపకర్త అభిచరణ్, మరియు ఆటో డ్రైవర్లను అభినందించారు. అభయ యాప్ గురించి కాలేజీలలో స్కూల్లలో పబ్లిక్ ఎక్కువగా ప్రయాణించే ప్రాంతాలలో మహిళలకు ప్రజలకు విద్యార్థినీ విద్యార్థులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లకు, సిద్దిపేట షీటీమ్ బృందాలకు మరియు పోలీస్ అధికారులకు సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో సిద్దిపేట ఏసీపీ మధు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు ప్రవీణ్ కుమార్, మురళి, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్, శ్రీధర్ గౌడ్, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ మల్లేశం గౌడ్, సిద్దిపేట గజ్వేల్ ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, పోలీస్ కంట్రోల్ రూమ్ సిబ్బంది, సిద్దిపేట గజ్వేల్ మరియు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఆటో డ్రైవర్లు పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఓయూకు పొన్నాల ఫౌండేషన్ విరాళం!

- పూర్వ విద్యార్థి, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ప్రకటన
- గోల్డ్ మెడల్స్ బహూకరణకు రూ.5.50లక్షలు అందజేత



**గవాక్షం, హైదరాబాద్ :**
ఉస్మానియా విశ్వవిద్యాలయం లైబ్రరీ సైన్స్ విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పొన్నాల పౌండేషన్ ద్వారా గోల్డ్ మెడల్ ఇచ్చేందుకు ఓయూ పూర్వ విద్యార్థి, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ముందుకు వచ్చారు. ఈ మేరకు ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగారంతో చర్చించి తన ఆసక్తిని ప్రతిపాదించారు. ఓయూ నిబంధనల మేరకు ఐదు లక్షల రూపాయల ఐబై వేల రూపాయల చెక్కును అందించారు. నగదు డిపాజిట్ పై వచ్చిన ఇంట్రస్ట్ తో ఏటా లైబ్రరీ సైన్స్ విద్యార్థికి బంగారు పతకాన్ని అందిస్తారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కుమార్.... పొన్నాల లక్ష్మయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. పూర్వ విద్యార్థిగా విద్యార్థులను ప్రోత్సహించేందుకు తీసుకున్న నిర్ణయం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. వచ్చే ఏడాది స్నాతకోత్సవం నుంచి పొన్నాల పౌండేషన్ తరఫున లైబ్రరీ సైన్స్ లో గోల్డ్ మెడల్ ఇవ్వనున్నట్లు ప్రొఫెసర్ కుమార్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఓయూలో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు చర్చకు వచ్చాయి. ఇందుకు లైబ్రరీ ఆధునికీకరణపై పొన్నాల ఫౌండేషన్ ద్వారా తగిన సహకారం అందిస్తామని పొన్నాల లక్ష్మయ్య హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా లైబ్రరీతో తనకున్న అనుబంధాన్ని పంచుకున్నారు. తాను ఐదవ తరగతి చదువుకునే రోజుల్లో స్వగ్రామం ఖిలాషాపూర్ లో నెలకు ఒక రూపాయి జీతానికి గ్రంథపాలకుడిగా పనిచేసే వాడినని అప్పుడు తనకు పుస్తకపఠనంపై ఆసక్తి ఏర్పడిందని తన చిన్ననాటి స్మృతులను గుర్తు చేసుకున్నారు. తాను చదువుకున్న విశ్వవిద్యాలయానికి తిరిగి ఏదైనా చేయాలన్న తన ఆలోచనలను పంచుకున్నారు. అంతకుముందు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మెమోరియల్ లైబ్రరీలో ఏర్పాటు చేసిన నేషనల్ లైబ్రరీ వీక్ ముగింపు సందర్భంగా... పుస్తక ప్రదర్శనను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఓయూ మెయిన్ లైబ్రరీ ఇంఛార్జ్ లైబ్రేరియన్ డాక్టర్ అచలా మునిగల్ పాల్గొన్నారు.

# కాళోజీ కళాక్షేత్రంలో ఫస్ట్ ప్రోగ్రాం

## అలరించిన కవి సమ్మేళనం




**గవాక్షం, హన్మకొండ :**
కాళోజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం మధ్యాహ్నం ఫౌండేషన్ కార్యదర్శి వి. ఆర్. విద్యార్థి అధ్యక్షతన కవి సమ్మేళనం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ ఎన్నో ఏండ్ల కాలంగా వరంగల్ కవిలోకం ఎదురుచూస్తున్నటువంటి వేదిక కాళోజీ కళాక్షేత్రంను ప్రభుత్వం ప్రారంభించడం చాలా సంతోషకరమైన విషయమని, ఈ సందర్భంగా కాళోజీ ఫౌండేషన్ తరుపున ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కాళోజీ ఫౌండేషన్ సంయుక్త కార్యదర్శి పొట్లపల్లి శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ 'పుట్టుక నీది, చావు నీది, బతుకంతా దేశానిది' అంటూ జీవితమంతా సమాజం కోసం అంకితం చేసిన మహా వ్యక్తి, శక్తి కాళోజీ అని అన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కుడా ఛైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి మాట్లాడుతూ వరంగల్ కవిలోకం ఎదురుచూసిన కల ఆవిష్కృతమైందని కవులు, రచయితలు, కళాకారులు వరంగల్ ను గొప్ప సాంస్కృతిక కేంద్రంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ప్రముఖ కవి బిల్ల మహేందర్ ఆహ్వానంతో ప్రారంభమైన ఈ కార్యక్రమంకు అతిథులుగా ఆచార్య బన్న అయిలయ్య, అనిశెట్టి రజిత, ముహమ్మద్ సిరాజుద్దీన్, సీతాల రాఘవేందర్, డిపీఆర్ఓ భానుప్రకాశ్ లతో పాటు కవులు నెల్లుట్ల రమాదేవి, అంజనీదేవి, చింతల కమల, దేవులపల్లి వాణి, మాధారపు వాణిశ్రీ, అన్వర్ , తాడిచర్ల రవి, తదితరులు పాల్గొన్నారు.

RNI No. TELTEL/2023/85185
తెలంగాణ గవాక్షం
సమస్త సమాచార వీక్షణం
సాయంకాలం దినపత్రిక
Website: www.gawaksham.com Mobile: 9849 444 181, 8686 666 222 E-mail: editor@gawaksham.com

## నాణ్యతతో కూడిన ధాన్యం సేకరించాలి

**కలెక్టర్ దివాకర టీఎస్**



**గవాక్షం, ములుగు :**

ఖరీఫ్ 2024 %-% -25 సీజన్ కి సంబంధించి ములుగు జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఎఫ్ ఏ క్యూ నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యం సేకరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఒక ప్రకటనలో సూచించారు. నాన్యత ప్రమాణాల ప్రకారం లేని ధాన్యాన్ని కొనుగోలు చేసి అటు రైతులకు ఇటు మిలర్లకు ఇబ్బందులకు గురి చేస్తే కొనుగోలు కేంద్రం నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిదంగా రైస్ మిల్లర్లు, బఫర్ గోదాం ఇన్చార్జీలు ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యం ఎఫ్ ఏ క్యూ ప్రమాణాలకు అనుగుణంగా ఉందో లేదో పరిశీలించి దిగుమతి చేసుకోవాలని ఆదేశించారు. నాన్యత ప్రకారం ఉన్న ధాన్యాన్ని ఎటువంటి కోత విధించకుండా తీసుకోవాలని సూచించారు. రైతులను ఇబ్బంది పెట్టినవారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అవసం-మైతే క్రిమినల్ కేసులు పెడతామని పేర్కొన్నారు.

# లక్నవరం పర్యాటకులకు స్వర్గధామం..

- రాష్టాన్ని పర్యాటక ప్రాంతంగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యం.
- పర్యాటక ప్రాంతాలలో పర్యటించి మానసిక ఉల్లాసాన్ని పొందండి.
- ప్రపంచంలో లేనివి మన రాష్టంలో వున్నాయి.
- పకృతి అందాలను తిలకించి ఆయుష్షును పెంచుకోండి.
- లక్నవరంలో మూడో ద్వీపం అందుబాటులోకి వచ్చింది
- 7 కోట్లతో నిర్మించిన మూడవ ఐల్యాండ్‌ను ప్రారంభించిన మంత్రులు



**గవాక్షం, ములుగు :**

రాష్ట్రాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక నిధులు కేటాయిస్తు న్నారని, రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా ములుగు జిల్లాను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటు న్నామని రాష్ట్ర ప్రొహిబిషన్ %ఁ% ఎక్సైజ్, పర్యాటకం, సంస్కృతి మరియు పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణరావు అన్నారు. ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం బుస్సాపూర్ గ్రామం లక్నవరం జలాశయంలో రూ. 7 కోట్ల వ్యయంతో 3 ఎకరాల విస్తీర్ణంలో టీజీటీడీసీ, ఫ్రీకోట్స్ సంస్థ సంయుక్త భాగస్వామ్యంతో అభివృద్ధి చేసిన మూడో ద్వీపాన్ని (ఐలాండ్ ను) ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, పర్యాటకం, సంస్కృతి మరియు పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణరావు, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ పర్యాటక శాఖ కొత్త పుంతలు తొక్కుతోందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆలోచలనలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రం పర్యాటక అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. ములుగు జిల్లాలో రామప్ప, లక్నవరం లాంటి సరస్సులు ఉండటం పాటు దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరొందిన సమ్మక్క సారలమ్మ జాతర ఇక్కడి జిల్లాకు గుర్తింపు తెచ్చి పెడుతుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పర్యాటక ప్రదేశాలను సుందరంగా తీర్చిదిద్దుతామని, పర్యాటకుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని మౌలిక వసతులకు పెద్దపేట వేస్తున్నామని పేర్కొన్నారు. ఐలాండ్ అనుభూతి పొందేందుకు అండమాన్, మాల్దీవులు లాంటి సుదూర ప్రదేశాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా తెలంగాణలో కూడా ఇలాంటి ఓ అందమైన టూరిజం స్పాట్ ను పర్యాటకులకు అందుబాటులోకి తెచ్చామన్నారు. ప్రసిద్ధ పర్యాటక ప్రాంతాలైన మాల్దీవులు, శిమ్లా, మున్నార్ వంటి ప్రాంతాలను తలపించేలా ఈ ద్వీపాన్ని సుందరీకరించారని చెప్పారు. చూసినంత దూరం నీరు, చుట్టూ పచ్చని కొండలు మధ్యలో 12 దీవులతో ప్రకృతి అందాలను కలబోసుకున్న లక్నవరానికి ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయని తెలిపారు. దేశంలో ఎక్కడి లేని విధంగా మన రాష్ట్రంలో అనేక పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని, ఇక్కడి ఐలాండ్ ప్రాంతాలు చెప్పు దగ్గవిగా ఉన్నాయని అన్నారు. లక్నవరం సరస్సులో 12 ద్వీపాలు ఉండగా ఇప్పటికే రెండు ద్వీపాలలో కాటేజ్ ల నిర్మాణం పూర్తి పూర్తి చేయగా మూడవ ద్వీపంలో చూడముచ్చటగా కాటేజ్ ల నిర్మాణం పూర్తి చేయగా దానిని నేడు అంకురార్పణ చేస్తున్నామని అన్నారు. ఫ్రీకోట్స్ సంస్థ మూడు ఎకరాల స్థలంలో అన్ని వసతులతో నిర్మాణ పనులు పూర్తి చేశారని, ఐదు సంవత్సరాల పాటు సంస్థ వారి ఆధ్వర్యంలో పర్యాటకులకు వసతులు కల్పిస్తారని అన్నారు. వచ్చే ఆదాయంలో సంస్థ వారు పర్యాటక శాఖకు పదిహేను శాతం నిధులు ఇస్తారని, ఐదు కాటేజీల వద్ద కాటేజీల ముందు అనుసంధానం చేస్తూ పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటాయని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలోని పర్యాటకులు ఇతర రాష్ట్రాలకు వెళ్లి డబ్బులను వృధా ఖర్చు చేసుకోకుండా రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలను సందర్శించి ఉల్లాసాన్ని పొంది తమ ఆయుష్షును పెంచుకోవాలని సూచించారు. రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలను బలోపేతం చేయడానికి కేంద్ర ప్రభుత్వాని 250 కోట్ల రూపాయలు కేటాయించాలని విన్నవించడం జరిగిందని, హైదరాబాదులో ముఖ్యమంత్రి మూసీ నదిని ప్రక్షాళన చేస్తున్న విధంగానే రాష్ట్రంలోని పర్యాటక









ప్రాంతాలను సుందరీకరణ చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రతి ఒక్కరి జీవితం చిన్నదని సంపాదనే ధ్యేయంగా కాకుండా పకృతి అందాలను వీక్షించి మనసుకు ఉల్లాసం కలిగించాలని అన్నారు. లక్నవరం అటవీ ప్రాంతంతో కూడి ఉండటంతో పాటు గుట్టలు, ఎటు చూసినా నీటి ప్రాంతం నీటి ప్రాంతాల్లో ద్వీపాలు పర్యాటకులను ఆకట్టుకుంటు న్నాయనన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ... జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి నిధులు కేటాయిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి జిల్లాలను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడానికి చొరవ చూపుతున్నారని, రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి రాష్ట్రంలోని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ 100 కోట్లు కేంద్ర ప్రభుత్వం నుండి కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

పర్యాటక ప్రాంతాల్లో పర్యటించిన ప్రతి ఒక్కరికి 30 శాతం ఆయుష్ పెరుగుతుందని అన్నారు. పర్యాటక ప్రాంతాలను ప్లాస్టిక్ రహిత ప్రాంతాలుగా తీర్చిదిద్దడానికి పర్యాటకులు ఎవరు ప్లాస్టిక్ కవర్లు వాడవద్దని సూచించారు. పర్యాటక శాఖ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాల ప్రభుత్వ పాలనలో పర్యాటక ప్రాంతాన్ని ఏమాత్రం పట్టించుకోలేదని, పిపిపి మాడల్ తరహాలో పర్యాటక ప్రాంతాలను తీర్చిదిద్దామని అన్నారు. మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ ఈనెల 26 నుండి ప్రారంభం కానున్న పార్లమెంటు సమావేశాలలో పర్యాటక ప్రాంతాలకు నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకుపోతానని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఎంపీ బలరాం నాయక్, పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాశ్ రెడ్డి, కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ శబరీష్, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ పాలన శిలాఫలకాలకే పరిమితం

- ప్రతిపక్షాలపై ఎంపీ డా.కడియం కావ్య ఫైర్
- అభివృద్ధి పేరుతో 7 లక్షల కోట్లు అప్పు చేసిన ఘనత
- బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో వరంగల్ అభివృద్ధి కుంటు
- జిల్లా అభివృద్ధిని చూసి ఓర్వలేక పిచ్చికూతలంటూ ఆగ్రహం

**గవాక్షం, హన్మకొండ :**

బీఆర్ఎస్ పాలన మొత్తం శిలాఫలకాలకే పరిమితమైందని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య పేర్కొన్నారు. ప్రతి పక్షాల తీరుపై మండిపడ్డారు. హన్మకొండ కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో ఎమ్మెల్యేలు, పార్టీ జిల్లా అధ్యక్షురాలుతో కలిసి బుధవారం విలేకరుల సమావేశంలో ఆమె ప్రతిపక్షాలను ఎండగట్టారు. ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సభను విజయవంతం చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలకు, అధికార యంత్రంగానికి, మీడియా మిత్రులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసారు. గత పదేళ్ళలో వరంగల్ జిల్లాకు ఇంత పెద్ద ఎత్తున నిధులు మంజూరు కాలేదన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నియోజకవర్గలకు 5,500 కోట్ల అభివృద్ధి పనులకు జీవోలు జారీ చేసిన ఘనత మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికే దక్కుతుందని అన్నారు. అభివృద్ధి పేరు చెప్పి ఏడు లక్షల కోట్లు అప్పు చేసింది బి ఆర్ ఎస్ ప్రభుత్వం అని విమర్శించారు. కనీసం డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా ఇవ్వలేదన్నారు. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో వరంగల్ అభివృద్ధి కుంటుటపడిందని విమర్శించారు. రైల్వే కోచ్ ఫ్యాక్టర్ , ఎయిర్పోర్ట్, ఫాతిమా బ్రిడ్జి నిర్మాణాల పట్ల మీరు తీసుకున్న చర్యలు ఏంటో చెప్పాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో వరంగల్ నగర అభివృద్ధి పనులు వేగంగా జరుగుతుంటే అది చూసి తట్టుకోలేక విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శిలాఫలకాలికే పరిమితమైందని ఎంపీ ఎద్దేవా చేశారు. గత ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గన్ని అభివృద్ధి చేసుకున్నారే తప్ప రాష్ట్ర అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. మన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన మాటకు కట్టుబడి వరంగల్ జిల్లాను బ్రహ్మాండంగా అభివృద్ధి చేసి చూపిస్తున్నారని స్పష్టం చేశారు. ఎన్నో ఏళ్ల కలగా మిగిలిన వరంగల్ ఎయిర్పోర్ట్ సహకారం అయ్యిందన్నారు. ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి సంబంధించిన డిజైన్లతో కూడిన డీపీఆర్‌ను వేగంగా సిద్ధం చేయాలని ఎయిర్ పోర్ట్ అథారిటీకి ఆర్ అండ్ బీ శాఖ లేఖ కూడా రాసిందని స్పష్టం చేశారు.

Printed, Published and Owned by Gudimella Ramesh, Printed at Jantha Book Bindings, H.No: 6-8-132, Sagaraveedi, Hanamkonda, Chowrasta, Warangal District - 506001, Telangana State, Published at Flat No 201, Sita Rama Yashoda Nilayam, Pochammakunta, Hanamkonda - 506001, Warangal District, Telangana State. Editor : Gudimella Ramarao, RNI No: TELTEL/2023/85185, Cell: 8686666222, Email: gawaksham@gmail.com

జనరల్
బుధవారం
20 నవంబర్ 2024
5
RNI No. TELTEL/2023/85185
తెలంగాణ గవాక్షం
సమస్త సమాచార వీక్షణం
సాయంకాలం దినపత్రిక
Website: www.gawaksham.com Mobile: 9849 444 181, 8686 666 222 E-mail: editor@gawaksham.com

# జిల్లా కోకన్వీనర్‌గా శివలీల



**గవాక్షం, మహబూబ్‌నగర్ :**
బంగారు తెలంగాణ రియల్ ఎస్టేట్స్ మార్కెటింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా మహిళా కో కన్వీనర్ గా జి. శివలిలా ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు మహ్మద్ అన్సార్ హుస్సేన్ గారు తెలిపారు. శివ లీల గారికి రియల్ ఎస్టేట్ రంగంలో మంచి అనుభవం ఉన్నందున ఆమె రియల్ ఎస్టేట్ ఎగ్జిక్యూటివ్స్ సమస్యలను పరిష్కరించడంలో ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులందరూ ఆమెకు అభినందనలు తెలియజేశారు. శివ లీల గారు రాష్ట్ర అధ్యక్షుడు మొహమ్మద్ అన్సార్ హుస్సేన్ గారికి ప్రధాన కార్యదర్శ యాదమ్మ గారికి మరియు కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుకుంటూ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ సభ్యుల సమస్యల పరిష్కారానికి శాయాష్కతుల కృషి చేస్తానని సంఘం అభివృద్ధి కొరకై సమయాన్ని కేటాయించి ఎల్లవేళలా తోడ్పాటు అందిస్తానని ఆమె తెలిపారు.

# డిసెంబర్ 1న ఢిల్లీలో జాతీయ సదస్సు

**చలో ఢిల్లీ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.ధర్మనాయక్.**




**గవాక్షం, మహబూబ్‌నగర్ :**
జడ్చర్ల ఎమ్మార్వో కార్యాలయం ముందు దేశంలో గిరిజనుల్లో పెరుగుతున్న నిరుద్యోగం, ఉద్యోగ భద్రతపై జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు పోస్టర్ను రిలీజ్ చేశారు.తెలంగాణ గిరిజన సంఘం అనుబంధ (ఆదివాసి అధికార్ రాష్ట్రీయ మంచ్) ఆధ్వర్యంలో 2024 డిసెంబర్ 1వ తేదీన ఢిల్లీలోని హెచ్ కె ఎస్ సూర్జిత్ భవన్ లో జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.తెలంగాణ గిరిజన సంఘం అధ్యక్షులు ఎం.ధర్మ నాయక్ జిల్లా కార్యదర్శి ఎస్. చందు నాయక్ సిఐటియు జిల్లా అధ్యక్షులు దీప్ల నాయక్, జగన్, శ్రీకాంత్ సంతోష్ మాజీ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎం ధర్మనాయక్ మాట్లాడుతూ భారతదేశంలో గిరిజనులపరిస్థితి రోజురోజుకీ దిగిజారుతున్నదని అన్నారు. భారత రాజ్యాంగం గిరిజనులకు కల్పించిన హక్కులు, చట్టాలు, రిజర్వేషన్లు దూరం చేసేందుకు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కుట్రలు చేస్తున్నదని ఆరోపించారు. ఆదివాసీ గిరిజన తెగల్లో నిరుద్యోగం గతంలో ఎన్నడూ లేని విధంగా గత పది ఏళ్ల కాలంలో పెరుగుతుందని అన్నారు. ప్రభుత్వరంగ సంస్థల్లో రిజర్వేషన్లు పూర్తిగా మీరుగారిచ్చే విధంగా ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా అమ్మివేస్తుందని విమర్శించారు. గిరిజనులకు ప్రభుత్వ రంగసంస్థల్లో ఉద్యోగ అవకాశాలు పూర్తిగా తగ్గిపోయాయాన్నారు. దేశంలో అన్ని ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీగా ఉన్న వేలాది యస్ టీ బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.
గిరిజనులతో భర్తీ చేయాల్సిన పోస్టుల్లో గిరిజనేతర ఉద్యోగులతో భర్తీ చేయడం అన్యాయమని ఆరోపించారు. ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ పద్ధతిలో భర్తీ చేసి ఆదివాసి గిరిజనులకు తీరని అన్యాయం చేస్తున్నదని అన్నారు. మరోవైపు ఆదివాసి గిరిజన ఉద్యోగులకు ప్రమోషన్ లో రిజర్వేషన్లు అమలు, ఆదివాసి గిరిజన ఉద్యోగులపై వేధింపులు,ఏసీబీ దాడులతో ప్రమోషన్లకు దూరం చేస్తూ అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీటన్నిటిపై చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ తీసుకోవడానికి దేశవ్యాప్తంగా గిరిజన ఉద్యమ నాయకులు మేధావులు సంఘాలు సంస్థలు అన్నిటిని ఆహ్వానిస్తున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి 300 మంది ప్రతినిధులు ఈ జాతీయ సదస్సుకు హాజరవుతున్నారని తెలిపారు.



# చిన్నవార్వాల్ ప్రాథమిక పాఠశాలలో ప్రతిజ్ఞ

**గవాక్షం, మహబూబ్‌నగర్ :**
నేను ఎలాంటి మత్తు పదార్థములను ఉపయోగించను, వాటి అమ్మకం రవాణా మరియు తదితర కార్యకలాపాల్లో ప్రత్యక్షంగా గాని పరోక్షంగాకానీ పాలు పంచుకొను నేను పై విషయంలో నా తోటి విద్యార్థులు ఆరోగ్య కరమైన జీవితం గడిపేందుకు నా వంతు కృషి చేస్తాను. ఇంటర్నెట్ మధ్యమాన్ని వ్యక్తిగత మరియు సామాజిక వికాసానికి ఉపయోగిస్తాను.నేను నా తోటి విద్యార్థులను ఎలాంటి హింసకు గురి చేయను.ప్రతి ఒక్కరి వ్యక్తిగత స్వేచ్ఛను గౌరవిస్తాను.పిల్లలపై లైంగిక వేధింపులు నేరం అని భావిస్తున్నాను.నేను ఇలాంటి విషయాల పట్ల ఎల్లప్పుడు బాధ్యతగా వ్యవహరిస్తానని నా కుటుంబం పాఠశాల సమాజం తెలంగాణ రాష్ట్రం నా మాతృభూమి భారతదేశం గర్వించేల ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాము. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అంగడి అరుణదేవి ఉపాధ్యాయులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, బోయ మల్లేష్,కె.వెంకటయ్య,కె.సికిందర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు

**గవాక్షం, మహబూబ్‌నగర్ :**
మహబూబ్ నగర్ జిల్లాలోని నిరుద్యోగులకు జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయం, మహబూబ్ నగర్ వారి ఆధ్వర్యంలో నాలుగు వివిధ కంపనీలలో పనిచేయుటకు 550 ఉద్యోగ ఖాళీల భర్తీకై తేది 22.11.2024 రోజున ఉదయం 10.30 గం:ల నుండి ఉద్యోగ మేళ నిర్వహించ బడును అర్హత ఆసక్తి గల యస్.యస్.సి., ఇంటర్, డిగ్రీ మరియు డిప్లొమా ఐటిఐ చదివి 18 నుండి 30 సంవత్సరాలు లోపు వయసు ఉన్న నిరుద్యోగ అభ్యర్థులు తమ సర్టిఫికెట్స్ మరియు ఆధార్ కార్డు బయో డేటా ఫారంతో జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయం పిల్లలమర్రి రోడ్, మహబూబ్ నగర్ నందు నిర్వహించే "ఉద్యోగ మేళ" కు హాజరు కాగలరు. ఎన్నిక అయిన అభ్యర్థులకు వివిధ పోస్టుల వారిగా నెలకు రూ॥ 16,000/- నుండి 20,000/- వరకు జీతం. ఇతర వివరములకు ఎంప్లాయిమెంట్ కార్యాలయ సిబ్బందిని ఈ క్రింది ఫోన్ నంబర్ లను సంప్రదించ గలరు. 9948568830, 9550205227.

# ఏ మొఖం పెట్టుకొని వచ్చావయ్యా

**గవాక్షం, మహబూబ్‌నగర్ :**
మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు తెలంగాణ రైతులు ఇబ్బందులు పడొద్దు అని వరి కొనుగోలు కేంద్రలను ప్రారంభించారు చాలా మంది రైతులు కొనుగోలు కేంద్రాలకు వేసిన 24 గంటల లోపు రైతుల ఖాతలో డబ్బులు జమ అవుతున్నాయి అదే విధంగా 500 బోనస్ కూడా జమ అవుతున్నాయి ఈరోజు మదనపురం మండలం నెలివిడి గ్రామంలో రైతులతో కలిసి మాట్లాడినావు కదా అందులో ముగ్గురు రైతులు మధ్యలో దళారులకు అమ్ముకున్నారు ఒక్కరు మాత్రం వరి ధాన్యాలు పచ్చిగా ఉన్నందున మ్యాచుర్ రాక అరబెట్టమన్నారు కాని ఈరోజు రైతులకు మాయ-ంమాటలు చెప్పి ఏదో కొన్ని ఫోటోస్ కు వీడియోలకు స్టిల్స్ ఇచ్చి గ్రూపులో ఫార్వర్డ్ చేద్దాం అనుకున్నావ్ కాని రైతులు మీ యొక్క కుటుంబ పాలన మేధావులను నమ్మక ఆల్రెడీ ఇంట్లో కూర్చున్నబెట్టారు ఇంకా ఏ మొఖం పెట్టుకొని రైతుల దగ్గరకు వచ్చారు.



# జర్నలిస్టులకు సంక్షేమ పథకాలు అందజేయాలి

- పథకాలకు, అక్రిడేషన్ కార్డులతో లింకు పెట్టవద్దు
- ప్రభుత్వ ఆధ్వర్యంలో పథకాలు అమలుచేయాలి
- ఐఅండ్ పీఆర్ కమిషనర్‌కు టీఎస్‌జేయూ వినతి



**గవాక్షం, హైదరాబాద్ :**
జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులతో సంబంధం లేకుండా సంక్షేమ పథకాలను అందించాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్ జెయు) ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ హరీష్ కుమార్ కు సమర్పించిన వినతి పత్రంలో కోరారు. అన్ని జర్నలిస్ట్ యూనియన్లకు అక్రిడేషన్ కమిటీలో భాగస్వామ్యం కల్పించాలని వారు కోరారు. నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ (ఇండియా) ఎన్ యుజె(ఐ) జాతీయ ఉపాధ్యక్షులు నారగౌని పురుషోత్తం, టీఎస్ జెయు రాష్ట్ర అధ్యక్షులు మెరుగు చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, కోశాధికారి పాపాని నాగరాజు, రాష్ట్ర నాయకులు క్రాంతికుమార్ లు కమిషనర్ ను కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. తెలంగాణలో జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని వారు కోరారు. జర్నలిస్టుల వృత్తి భద్రత, హక్కులను కాపాడడం ప్రభుత్వ బాధ్యతని వారు అన్నారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు, బెదిరింపులు వంటి అనేక సమస్యలను నివారించాలని వారు కోరారు. జర్నలిస్టుల భద్రతను సమర్థవంతంగా పరిరక్షించేందుకు జర్నలిస్టుల రక్షణ చట్టం తప్పనిసరిగా రూపొందించి అమలు చేయాలని కోరారు. ముఖ్యంగా జర్నలిస్టుల సంక్షేమ పథకాలకు అక్రిడిటేషన్ లింకును తీసివేయాలని, ప్రస్తుత పరిస్థితుల్లో అక్రిడిటేషన్ కార్డులు పొందని అనేక మంది జర్నలిస్టులు తమ వృత్తి సేవలను కొనసాగించడంలో తీవ్రమైన ఆర్థిక వృత్తిపరమైన సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. జర్నలిస్టుల సంక్షేమ పథకాలు ప్రతి జర్నలిస్టుకు అదే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా జర్నలిస్టులపై దాడుల నివారణ కోసం కమిటీలను నియమించాలని, బాధితులకు న్యాయం అందించడానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, రాష్ట్ర స్థాయిలో కమిటీలను పునరుద్ధరించాలని వారు కోరారు. జర్నలిస్టులకు ఇళ్ల, స్థలాలు కేటాయించడంలో ప్రస్తుత యూనియన్ల ఆధ్వర్యంలో నిర్వహించే సంఘాలకు మాత్రమే కాకుండా ప్రభుత్వం స్వయంగా జర్నలిస్టుల నుంచి దరఖాస్తులు స్వీకరించి ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. అనేక సంవత్సరాలుగా చిన్న పత్రికలకు ఎంప్యానల్ మెంట్ జరగకపోవడం వల్ల చిన్న పత్రికల యజమానులు (వీరంతా జర్నలిస్టులే) తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే చిన్న పత్రికలకు ఎంప్యానల్ మెంట్ చేయాలని వారు కోరారు. తెలంగాణ ప్రెస్ అండ్ మీడియా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, చిన్న పత్రికలు, మీడియాకు ఆర్థిక సాయం అందించడానికి ప్రెస్ అండ్ మీడియా కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలని కోరారు. జర్నలిస్టుల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక ఆరోగ్య బీమా పథకం రూపొందించాలని వారు కోరారు. గత ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టామని చెబుతున్నది ఈ నేపథ్యంలో జర్నలిస్టుల సంక్షేమానికి గత ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై సమగ్ర నివేదికతో శ్వేత పత్రం విడుదల చేయాలని వారు కోరారు. జర్నలిస్టుల వృత్తి నిర్వహణలో ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటున్నారని, వార్తల సేకరణలో ప్రమాదకర పరిస్థితులు, ఆరోగ్య ప్రమాదాలు, వృత్తి సంబంధిత బెదిరింపులకు గురవుతున్నారని కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టుల ఆరోగ్య భద్రత కాపాడడానికి ప్రత్యేక ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేయాలన్నారు. ఈ పథకం ద్వారా జర్నలిస్టుల ఆసుపత్రి చికిత్సలు, ప్రమాద బీమా, ఆరోగ్య సంబంధిత సహాయాలు పొంద గలగాలని, జర్నలిస్టుల సురక్షిత భవిష్యత్తు కోసం ఈ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

# హరీశ్‌రావుకు వినతులు

**గవాక్షం, మహబూబ్‌నగర్ :**
శాసన సభ్యులు గౌరవ తన్నీరు హరీష్ గారికి దేవరకద్ర నియోజకవర్గం లో చిన్న చింత కుంట మండలం మధన పురం మండలంలో లో పలు సమస్యల మీద వినతిపత్రం ఇచ్చిన బసిరెడ్డి సంతోష్ రెడ్డి. ఇంటిగ్రెటెడ్ స్కూల్ నిర్మాణం లో స్థల పరిశీలన అధికారులు పాలక వర్గాలు కలిసి ప్రభుత్వ నిబంధన లకు విరుద్ధంగా న్నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నారు అందరికి ట్రాన్స్పోర్ట్ మెడికల్ ఉన్న అనువైన స్థలంలో కట్టాలని కెమికల్ కంపెనీ 5 వరకు ఇప్పటికే కలుషితం కాలుష్య రూపంలో పరిసర గ్రామాలను ప్రబివితం చేస్తుంది చేసే మా పోరాటం కు మద్దతుగా నిలవని తెలుపడం జరిగింది . చిత్తనూర్ ఇతనాల్ కంపెనీ నుండి మన్నెవగులో వదులుతున్న ద్రవ. గణ రాసాయానలను పొల్యూషన్ బోర్డు శుద్ధికరణ ప్లాంట్ ఏర్పాటు చేయాలనీ నిబంధనలు ఉన్న పాటించకుండా వదులుతున్న కంపెనీ పైన చర్యలు తీసుకోవాలని తెలుపడం జరిగింది. చిన్న చింత కుంట మధన పురం పరి సర గ్రామమలో వాగు నీటిని త్రాగడానికి పంట పొలాలకు ఆధారంగా ఉన్న గ్రామాలు ఎడారిగా మా-రుతున్నదని మేము చేసే న్యాయ పోరాటానికి మద్దతుగా నివ్వాలని అలాగే కాలుష్య మండలి నివేదిక పట్టించు కోకుండా వ్యర్థాలను కోర్బండా యాక్సిడె అధికంగా వదులుతున్న కంపెనీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరారు.





# నిత్యాన్నదానానికి రూ.25వేలు విరాళం

**గవాక్షం, మహబూబ్‌నగర్ :**
శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం లో మాజీ శానసభ్యులు బూరం నర్సయ్య గౌడ్ గారి ధర్మపత్ని లి శ్రీ ఉమామహేశ్వర దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేసి నిత్యాన్నదానానికి 25000 (ఇరవై అయిదు వేల) రూపాయలు విరాళం అందించారు,వారికి దేవస్థాన చైర్మన్ బీరం మాధవరెడ్డి గారు సన్మానించి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు పవన్, దశరథం,సైదులు ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు. వారికి వారి కుటుంబానికి శ్రీ ఉమామహేశ్వర స్వామి వారి దివ్య ఆశీషులు వుండాలని కోరుకుంటున్నాము.

# పెళ్లిరోజు శుభాకాంక్షలు

**గవాక్షం, మహబూబ్‌నగర్ :**
నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండల కేంద్రంలో వాసవి క్లబ్ నల్లమల్ల కింగ్స్ అమ్రాబాద్ అధ్యక్షుడు వీర బొమ్మ శృతి కృష్ణ కిషోర్ పెళ్లిరోజు సందర్భంగా చెట్లు నాటించడం భవద్గీత బహుమతిగా ఇవ్వడం సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా ఆఫీసర్ పాపిశెట్టి శ్యాంసుందర్ జోన్ చైర్మన్ కామిశెట్టి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి పాపిశెట్టి సురేందర్ కోశాధికారి రాజు పాల్గొన్నారు.



RNI No. TELTEL/2023/85185

# తెలంగాణ గవాక్షం

సమస్త సమాచార వీక్షణం | సాయంకాలం దినపత్రిక

Website: www.gawaksham.com Mobile: 9849 444 181, 8686 666 222 E-mail: editor@gawaksham.com



## 17శాతం తేమ ఉన్న ధాన్యం వెంటనే కొనాలి

**అదనపు కలెక్టర్ అశోక్ కుమార్**

**గవాక్షం, భూపాలపల్లి :**
తేమ శాతం 17 ఉంటే వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్ తెలిపారు.
బుధవారం అదనపు కలెక్టర్ ఛాంబర్ లో పౌర సరఫరాలు, పౌర సరఫరాల సంస్థ, మార్కెటింగ్, సహకార, వ్యవసాయ, పిఏసీఎస్ సీఈఓలతో కొనుగోలు కేంద్రాలు రిజిస్ట్రేషన్, ట్యాబ్ లో నమోదులు, కొనుగోలు ప్రక్రియ, కొనుగోలు కేంద్రాల్లో రిజిస్టర్లు నిర్వహణ, కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు, పరికరాలు తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యము పూర్తిగా ఆరబెట్టిన తరువాత తేమ శాతం కచ్చితంగా ఉన్న ధాన్యం కొనుగోలులో ఆలస్యం చేయొద్దని సూచించారు. రైతులు కల్లాల వద్దనే అరబెట్టి తేమ శాతం వచ్చిన తరువాత కేంద్రాలకు తీసుకువచ్చే విధంగా వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలని తెలిపారు. విక్రయాలకు వచ్చే రైతులు పట్టాదారు పాసుబుక్కు, ఆధార్, బ్యాంక్ పాసుబుక్కు వెంట తెచ్చుకోవాలని తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో ప్యాడి క్లీనర్లు, మాయిచ్చర్ మీటర్లు, టార్ఫాలిన్లు, గన్నీలు, డిజిటల్ గ్రీన్ క్యామ్ బర్లు, కాంటాలు, హస్క్ రిమోవర్స్, ట్యాబ్ ఉండాలని తెలిపారు. అలాగే ప్రతి కొనుగోలు కేంద్రంలో 7 రకాల రిజిస్టర్లు పక్కాగా నిర్వహించాల్సి ఉందని అన్నారు. రైతులకు నీడ, మంచినీరు సౌకర్యాలు కల్పించాలని అన్నారు. సన్న, దొడ్డు రకం కేంద్రాలు వేరువేరుగా ఉండాలని, కొనుగోలు చేసిన సన్న రకం ధాన్యానికి ఎస్ అనే ఆక్షరం తో ఎరుపు రంగు గుర్తు పెట్టాలని, దొడ్డు రకానికి ఆకుపచ్చ గుర్తు పెట్టాలని సూచించారు. నాణ్యత ఉన్న ధాన్యం కొనుగోలులో ఏదేని జాప్యం జరిగి రైతులు ఇబ్బంది పడితే కేంద్రం ఇంచార్జిలను భాద్యులను చేసి చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్, పౌరసరఫరాల సంస్థ డిఎం రాములు, మార్కెటింగ్ అధికారి కనక శేఖర్, సహకార అధికారి వాల్య నాయక్, వ్యవసాయ అధికారి విజయభాస్కర్, పిఏసీఎస్ సీఈఓలు తదితరులు పాల్గొన్నారు.



## కార్తీక వనభోజనాల పోస్టర్ ఆవిష్కరణ

**గవాక్షం, నర్సంపేట ప్రతినిధి :**
వరంగల్, హన్మకొండ జిల్లా ల గోపా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 24 న ఖిలా వరంగల్ లోని మధ్య కోటలో జరిగే కార్తీక వనభోజనాల పోస్టర్ ను బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ గౌడ్, ధనసరి సీతక్క, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేశ్వర్ గౌడ్, వరంగల్, హన్మకొండ జిల్లా ల శాసనసభ్యులు హాజరవుతున్నారని గోపా అసోసియేట్ అధ్యక్షులు రామగోని సుధాకర్ గౌడ్ తెలిపారు. గౌడ బాంధవులు అధిక సంఖ్యలో హాజరై కార్తీక వనభోజనాల కార్యక్రమం విజయవంతం చేయాలని సుధాకర్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లోజాతీయ బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు సొల్తీ సారయ్య గౌడ్, వరంగల్ గోపా కోశాధికారి,మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్, రాష్ట్ర నాయకులు మచ్చిక రాజు గౌడ్ పాల్గొన్నారు.

## అమలుకాని హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

**గవాక్షం, నర్సంపేట ప్రతినిధి :**
బీజేపీ జిల్లా ప్రచార కార్యదర్శి బాల్నే జగన్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అన్ని నెరవేర్చినట్టు ప్రజలను మభ్యపెట్టడానికి మళ్లీ ఎలక్షన్లు ఉన్నాయని ఈ యొక్క కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మళ్లీ వంచన చేయడానికి వస్తున్నది తస్మాత్ జాగ్రత్త కళ్యాణ లక్ష్మి లో లక్ష రూపాయలు లేవు, తులం బంగారం లేదు, రేషన్ కార్డులు లేవు, మహిళలకు 2500 రూపాయలు లేవు, పింఛన్లు లేవు, భూమి లేని ఉపాధి కూలీలకు సంవత్సరానికి 15 వేలు లేవు, మహిళ సంఘాలకు వడ్డీ లేని రుణాలు లేవు, బెల్టు షాప్ లు తొలగిస్తామని గల్లీ గల్లీ కీ పెంచరే తప్ప ఎక్కడ తొలగించలే, 10%ష్ట్ర% చదివే వారికీ 10 వేలు లేవు, ఇంటర్ చదివే వారికీ 20 వేలు లేవు, డిగ్రీ చదివే వారికీ 30 వేలు లేవు,గద్దెనెక్కడికి కాంగ్రెస్ ప్రభుత్వము అమలు గాని హామీ ఇచ్చి రాష్ట్రన్ని అప్పుల పాలు చేస్తూ ప్రజలు ఎక్కడ తిరగబడతారో అని కొన్ని రోజులు హైడ్రా అని కొన్ని రోజులు మూసి అని



ఇప్పుడు ఇప్పుడు జన గణన సర్వే చేస్తూ కాలం వెల్లదీస్తూ ఇచ్చిన హామీలను ప్రజలు మరిచిపోతారు మనం ఏది చెప్తే అది నమ్ముతారు ప్రజలని ,కాంగ్రెస్ ప్రభుత్వం అనుకుంటున్నది. నిన్న జరిగిన విజయోచ్చావా కార్యక్రమనికి డబ్బులు ఎవరిచ్చారో చెప్పగలర ప్రజల డబ్బులు వృధా చేస్తూ సభలు నిర్వహించడం కాదు,కానీ ప్రజలు చాలా విజ్ఞానవంతులు ఎక్కడ కర్రగాల్సి వాత పెట్టాలో అక్కడ పెడతారు సర్పంచి ఎలక్షన్లు మున్సిపాలిటీ ఎలక్షన్లు ఉన్నాయని రాష్ట్రాన్ని అప్పలపాలు చేస్తూ కోట్లు ఖర్చు పెడుతూ ఈ విజయోత్సవ రాజకీయాలు చేయవలసిన అవసరం ఏమున్నదని ప్రశ్నిణించడం జరిగింది.

## కురుమూర్తి స్వామిని దర్శించుకున్న హరీశ్‌రావు

**గవాక్షం, మహబూబ్‌నగర్ :**
మహబూబ్ నగర్ జిల్లా చిన్న చింతకుంట మండలం అమ్మపూర్ గ్రామంలో వెలసిన శ్రీ కురుమూర్తి స్వామి వారిని దర్శించుకున తన్నీరు హరీష్ రావు,ఆయన వెంట ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కు చెందిన మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఆల్ల వెంకటేశ్వర్ రెడ్డి, గువ్వల బాలరాజ్, ముఖ్య నాయకులు, ఆర్ఎస్. ప్రవీణ్ , కుమార్.అల్లిపూర్ వెంకటేశ్వర్ రెడ్డి, తదితరులు స్వామి వారిని దర్శించుకున్నారు. దర్శన అనంతరం మీడియాతో సమావేశం ఏర్పాటు చేశారు.
కనబడ్డ దేవుడు మీద,మసీదు మీద, చర్చి మీద ప్రమాణం చేసి రుణమాఫీ చేస్తానని మాట తప్పాడు.
పరిపాలన చేతకాక ఫ్రస్ట్రేషన్లో తిట్ల పురాణం మొదలుపెడతాడు. మాటతప్పి పాలమూరు పేరు చెడగొడుతున్నాడు రేవంత్ రెడ్డి. అబద్ధాలు ఆడడమే రేవంత్ రెడ్డి డిఎన్ఏ. ప్రతిపక్షంపై పగ..ప్రజలకు దగా ఇది రేవంత్ రెడ్డి తీరు. కెసిఆర్ గారు ఆదేశిస్తే మూడుసార్లు రాజీనామా చేశాను. పంద్రాగస్టు లోపల పూర్తి రుణమాఫీ నువ్వు చేసుంటే రైతుల కోసం నేను రాజీనామా చేసేవాడిని. 10 ఏళ్లలో తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిన వాళ్ళం. ఎన్ని తిట్లు అయినా మేము భరిస్తాం కానీ ప్రజలను మోసం చేస్తే మాత్రం ఊరుకోము. నువ్వు ఎనుముల రేవంత్ రెడ్డివి కాదు ఎగవేతల రేవంత్ రెడ్డివి. పెండింగ్ ప్రాజెక్టులను రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చి 4వేల కోట్లతో పాలమూరు జిల్లాలో ఆరున్నర లక్షల ఎకరాలకు నీళ్ళు అందించింది కెసిఆర్ గారు. 30 లక్షల నుండి కోటి 59 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండించే స్థాయికి తెలంగాణ చేరిందంటే అది కేసిఆర్ గారి కృషి. కెసిఆర్ కలుపు మొక్క కాదు కల్పవృక్షం. రేవంత్ రెడ్డి మాటల్లో శబ్దం ఎక్కువ విషయం తక్కువ. కెసిఆర్ ఘనతను తమ ఘనతగా చెప్పుకోవడం సిగ్గుచేటు.7520 రూపాయల మద్దతు ధర రావాల్సిన పత్తికి 5 వేలకే అమ్ముకుని పరిస్థితి తెచ్చింది కాంగ్రెస్ పార్టీ. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసేదాకా పోరాటం చేస్తాం.
రైతుల కోసం ప్రాజెక్టులు కట్టి వాగులపై చెక్ డ్యాములు నిర్మించి 24 గంటల కరెంటు ఇచ్చి రైతుకు పెట్టుబడి సహాయం ఇచ్చిన ఏకైక నాయకుడు రైతు సీఎం కేసీఆర్. కెసిఆర్ రైతు సీఎం అయితే రేవంత్ రెడ్డి బూతు సీఎం. వృద్ధులకు 4000 పెన్షన్ ఇస్తానని మోసం .
మహిళలకు 2500 ఇస్తానని ఇవ్వకుండా మోసం . 15వేల రైతు భరోసాని ఇవ్వకుండా మోసం. విద్యార్థులకు విద్య భరోసా కార్డ్ ఇస్తానని ఇవ్వకుండా మోసం. ఇందిరమ్మ ఇళ్ళని ఒక ఇల్లు కూడా ఇవ్వకుండా మోసం. హైడ్రా మూసి పేరుతో ఇళ్లను కూలగొట్టడం తప్ప ఇళ్ళు కట్టడం తెలియదు రేవంత్ రెడ్డికి. అందుకే నువ్వు ఎనుముల రేవంత్ రెడ్డివి కాదు ఎగవేతల రేవంత్ రెడ్డివి. తెలంగాణ ఏర్పాటు తర్వాత కేసీఆర్ గారు మంజూరు చేసిన మొట్టమొదటి ప్రాజెక్ట్ పాలమూరు ఎత్తిపోతల ప్రాజెక్టు. ఆ ప్రాజెక్టును అడ్డుకోవడానికి కోర్టులో కేసులు వేసి భూసేకరణ కాకుండా అడ్డుకుంది కాంగ్రెస్ పార్టీ. అయినా సరే పాలమూరు ఎత్తిపోతల ప్రాజెక్టు పూర్తి చేసి ఈ ప్రాంతాన్ని సస్య శ్యామలం చేయడానికి కేసీఆర్ గారు కృషి చేశారు. పాలమూరు ఎత్తిపోతల పథకం చివరి దశలో ఉంది. నిధులు కేటాయించి ప్రాజెక్టు పూర్తి చేసి మహబూబ్ నగర్ జిల్లాకు నీళ్ల ఇవ్వాలి. పాలమూరు ఎత్తిపోతల ప్రాజెక్టును పూర్తి చేసి ఉంటే శ్రీశైలంలో నీళ్లు సముద్రానికి వెళ్లే పరిస్థితి వచ్చేది కాదు. కెసిఆర్ గారు మహబూబ్ నగర్ జిల్లాను సస్యశ్యామలం చేశారు. 50 ఏళ్లు కాంగ్రెస్ పార్టీ, పదహారేండ్లు పాలించింది టిడిపి పార్టీ. ఈ జిల్లాకు తాగునీరు ఇవ్వని పార్టీలు తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీలు. కెసిఆర్ గారు ముఖ్యమంత్రి అయిన తర్వాత పెండింగ్ ప్రాజెక్టులను రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చి 4వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ఆరున్నర లక్షల ఎకరాలకు నీళ్ళు అందించింది బిఆర్ఎస్ పార్టీ. కల్వకుర్తి పంప్ హౌస్ దగ్గర పడుకొని మరీ పనులు చేయించాం. కల్వకుర్తి, నెట్టెంపాడు , బీమా కోయిల్ సాగర్ కింద దాదాపు 4 వేల కోట్లు ఖర్చు చేసి ఆరున్నర లక్షల ఎకరాలకు నీళ్లు అందించాం. కాంగ్రెస్, టిడిపి పార్టీలు పాలమూరును వలసల జిల్లాగా మారుస్తే. వలసలను వాపస్ తెచ్చిన చరిత్ర కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీది.
ఈరోజు పంటలు పండితే ఆ గొప్పతనం మాదని సిగ్గులేకుండా చెప్పుకోవడం కాదు,పంటలు పండడానికి కృషి చేయాలి. చెరువులు బాగు చేయడం వల్ల, ప్రాజెక్టులు కట్టడం వల్ల, చెక్ డాములు కట్టడం వల్ల భూగర్భ జలాలు పెరిగి ఈరోజు వ్యవసాయం పండుగగా మారింది.
రైతుల సంక్షేమం కోసం లక్ష కోట్లు ఖర్చు చేసిన నాయకుడు కేసీఆర్. మిషన్ కాకతీయ ద్వారా చెరువులను బాగుచేసింది కేసీఆర్, ప్రాజెక్టును నిర్మించింది కేసీఆర్. 2014లో రాష్ట్రంలో 30 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు మాత్రమే పండేది. కెసిఆర్ గారు దిగిపోయిన నాడు కోటి 59 లక్షల మెట్టి టన్నుల వడ్లు పండాయి. 30 లక్షల నుండి కోటి 59 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండించే స్థాయికి తెలంగాణ చేరిందంటే అది కేసిఆర్ గారి కృషి. ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని మంచి పరిపాలనను అందించాలని ఆ కురుమూర్తి స్వామిని కోరడం జరిగింది.






## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన రంజిత్ రెడ్డి

**గవాక్షం, నర్సంపేట ప్రతినిధి :**
నర్సంపేట నియోజకవర్గం నెక్కొండ మండల విగ్నేశ్వర మహిళా సంఘం వారి ఆధ్వర్యంలో దీక్షకుంట లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి నెక్కొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బక్కి అశోక్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ నెక్కొండ రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుసుమ చెన్నకేశవులు గుంటుపల్లి ప్రభాకర్ రావు దీక్ష కుంట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మెరుగు కుమారస్వామి నాయకులు పులి నవీన్ రాంబాబు కిరణ్ రాజ్ కుమార్ కారు కరుణాకర్ ఏ పి మ్ మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## సైఫా సురేష్‌ను సన్మానించిన ఎల్ఐసి ఏజెంట్ల బృందం

**గవాక్షం, నర్సంపేట ప్రతినిధి :**
నర్సంపేట పట్టణం యందు శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి సేవ చారిటబుల్ ట్రస్ట్ నర్సంపేట ఆలయ ప్రాంగణం యందు వ్యవస్థాపక చైర్మన్ సేవ రత్న అవార్డు గ్రహీత కీర్తిశేషులు శింగిరికొండ రామాంజనేయులు గుప్తా వారి ఆశీస్సులతో ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా వారి ఆధ్వర్యంలో నూతన దేవాలయ కమిటీని ఎన్నుకోవడం జరిగింది ఆ కమిటీలో మన యొక్క ఎల్ఐసి ఏజెంట్ మిత్రుడు అయినా సైఫా సురేష్ అయ్యప్ప స్వామి దేవాలయానికి అధ్యక్షుడిగా ఎన్నికైనందున వారిని సెక్రెటరీ చింతల కమలాకర్ రెడ్డిని మరియు క్యాషియర్ దొడ్డ రవీందర్ ని నర్సంపేట బ్రాంచ్ ఎల్ఐసి ఏజెంట్లు సన్మానం చేయనైనది.కార్యక్రమంలో నర్సంపేట బ్రాంచ్ ఎల్ఐసి ఏజెంట్లు బృందం పాల్గొన్నారు.



## చిన్నారులకు రాణా ప్రతాప్ ఆశీస్సులు

**గవాక్షం, నర్సంపేట ప్రతినిధి :**
నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి. నర్సంపేట పట్టణానికి చెందిన మల్యాల వంశీ కృష్ణ - కావ్య దంపతుల కుమార్తెలు సహస్ర - హరిని ల నూతన వస్త్ర ఫలపుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణాప్రతాప్ రెడ్డి.. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు, టౌన్ నాయకులు, యువ మోర్చ నాయకులు, పార్టీ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.



## చుక్కా రామయ్యకు బర్త్‌డే విషెస్

**గవాక్షం, హైదరాబాద్ :**
చుక్కా రామయ్య 98వ జన్మదినం సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి వారికి జన్మదిన శుభకాంక్షలు తెలియజేసి, వారి ఆశీర్వాదం తీసుకున్న మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చుక్కా రామయ్య గారు తెలంగాణకు చెందిన ప్రముఖ విద్యావేత్త, సామాజిక ఉద్యమకారుడు, మాజీ శాసనమండలి సభ్యుడుచుక్కా రామయ్య గారు జనగామ జిల్లా, గూడూరు గ్రామంలో జన్మించటం పాలకుర్తి ప్రజలు చేసుకున్న పుణ్యం. వీరు ఐఐటి శిక్షణా కేంద్రం స్థాపించి ఎందరో విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపి, ఐఐటీ శిక్షణలో మంచి పేరు సంపాదించి ఐఐటి రామయ్య గుర్తింపు తెచ్చుకున్నారని ఈ సందర్భంగా వారు గుర్తు చేసుకున్నారు. ఐఏఎస్ అధికారి బుర్రా వెంకటేశ్వర్లు, వందేమాతరం ఫౌండషన్ వ్యవస్థాపకులు రవీందర్ ఉన్నారు.

RNI No. TELTEL/2023/85185
తెలంగాణ గవాక్షం
సమస్త సమాచార వీక్షణం
సాయంకాలం దినపత్రిక
Website: www.gawaksham.com Mobile: 9849 444 181, 8686 666 222 E-mail: editor@gawaksham.com




# ప్రజలకు బీజేపీ పట్ల విశేష ఆదరణ

**పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాణాప్రతాప్**

**గవాక్షం నర్సంపేట ప్రతినిధి :**

ఖానాపురం మండల కేంద్రంలో ఖానాపురం మండల అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్ గారి అధ్యక్షతన, మండల సీనియర్ నాయకులు తౌటు రమేష్ గారి ఆధ్వర్యంలో ఖనాపురం నుండి తోటకూరి సాంబయ్య, వంగ ఉప్పలయ్య, వీరమల్ల కుమారస్వామి, వీరమల్ల వీరస్వామి, పుప్పాల భద్రయ్య, పుప్పాల శ్రీనివాస్, కె.ఆయిల్ రెడ్డి, ఎర్ర ఏసు, బోడ చంద్రు, బోడ మంగ్య, తక్కెళ్ళపల్లి వెంకన్న, చిన్నపేల్లి వెంకటయ్య, మేడపెల్లి యాకయ్య, పర్వతపు రాజయ్య, పొదిళ్ల శ్రీనివాస్ అలాగే వారితో పాటు 25 మంది మరియు తదితరులు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి గారి సమక్షంలో భారతీయ జనతా పార్టీ కండువా కప్పుకొని బిజెపి పార్టీలోకి చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో చేరే వారందరికి పార్టీలో సముచిత న్యాయం కల్పిస్తామని తెలియచేశారు, అందరూ సమన్వయంతో పని చేసి జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ స్థానాలను గెలిపించుకోవాలని తెలియచేశారు. ఆలాగే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చే విధంగా, ప్రభుత్వ అసమర్ధన పాలనపై ప్రజల పక్షాన భారతీయ జనతా పార్టీ ప్రభుత్వంపై పోరాటం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నరసింహరములు, నర్సంపేట అసెంబ్లీ కాంటెస్టెడ్ అభ్యర్థి కంభంపాటి పుల్లరావు, పార్లమెంటు కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి, ఓబీసీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల రాము, దామెరుప్పుల శేఖర్,జిల్లా కార్యవర్గ సభ్యులు నార్లాపురం పాపయ్య, మండల ప్రధాన కార్యదర్శి జల్లి మధు, మండల సీనియర్ నాయకులు లింగబత్తుల యాకసాయన్న, రాధరపు అశోక్, లకుపతి, మండల అధ్యక్షులు ఆకుల హేమంత్, మండల నాయకులు గొంది కిరణ్, కొరటాల శ్రీను, సహదేవ్, ఖలీల్, నరేష్, మల్లారెడ్డి పార్టీ నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్లకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత..

- **అంగన్‌వాడీలో పిల్లలకు ఐదు రకాల ఫ్రీ స్కూల్ మెటీరియల్ పంపిణీ**
- **కల్లు గీత కార్మికులకు కటమయ్య సెప్టీ కిట్స్ పంపిణి**
- **రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖా మంత్రి సీతక్క**
- **రూ.5.45 కోట్ల నిధులతో రోడ్ల మరమ్మతు పనులకు శంకుస్థాపన**

**గవాక్షం, ములుగు :**

రోడ్ల ఏర్పాటుకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, పంచాయతీరాజ్ శాఖ ద్వారా చేపట్టనున్న నూతన రోడ్ల నిర్మాణ పనులను త్వరత గతిన పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. బుధవారం వెంకటాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో చేపట్టిన రోడ్ల ప్రత్యేక మరమ్మతుల పనులకు మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవిచందర్ లతో కలసి శంకుస్థాపన చేశారు. అనంతరం లక్ష్మిదేవిపేట గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో పూర్వ ప్రాథమిక విద్యా పరికరాలు, ఏకరూప దుస్తుల పంపిణీ, ఐదు రకాల ఫ్రీ స్కూల్ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ పంచాయతీరాజ్ శాఖ ద్వారా రాష్ట్రంలో రూ. 12వేల కోట్లతో రోడ్ల నిర్మాణం చేపట్టడానికి నిర్ణయం తీసుకొని నిధులు సైతం కేటాయించడం జరిగిందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని రోడ్లను జాతీయ రహదారులకు అనుసంధానం చేయడానికి అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తున్నామని, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు రోడ్డు సౌకర్యం ఏర్పడినప్పుడే వారు అన్ని రంగాలలో అభివృద్ధి చెంది వసతుల కల్పన, అభివృద్ధి చెందుతుందని అన్నారు. సన్న వడ్లు పండించిన రైతులకు ర.500ల బోనస్ ప్రకటించడంతో పాటు రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని ఇప్పటివరకు 20 లక్షల మందికి చేసామని తెలిపారు. రానున్న రోజులలో రైతు భరోసా అందిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ తాము ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి కృషి చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా అంగన్వాడీ కేంద్రాల పూర్వ ప్రాథమిక విద్యా పరికరాలు, ఏకరూప దుస్తుల పంపిణీ ప్రారంభించడంలో భాగంగా అంగన్వాడి పిల్లలకి యూనిఫామ్ ఇస్తున్నామని, ఐదు రకాల ఫ్రీ స్కూల్ మెటీరియల్ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ప్రైవేట్ స్కూల్ లకు ధీటుగా ఇంగ్లీష్ మీడియం చెప్పడం జరుగుతుందని, పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని ఆమె అన్నారు. ఈ సందర్భంగా అక్షరాభ్యాసం, అన్నప్రాసన, గర్భిణీ స్త్రీలకు సీమంతం చేశారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా శిశు సంక్షేమ అధికారిని కె.శిరీష, పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోళ్లు పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**గవాక్షం, రాయపర్తి/ వర్ధన్నపేట :**

వరంగల్ జిల్లా వర్ధన్నపేట, పర్వతగిరి మండలాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను రాయపర్తి కాటన్ జిన్నింగ్ మిల్స్ లను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద బుధవారం సందర్శించారు. రైతులు తెచ్చిన ధాన్యాన్ని పరిశీలించి ఇప్పటివరకు ఎంత పరిమాణంలో ధాన్యం సేకరించారు.

రైస్ మిల్లులకు ఎంత ధాన్యం తరలించారని తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు, ఏమన్నా ఇబ్బందులు ఎదురవుతున్నాయా అని ఆరా తీశారు. ఎక్కడ కూడా తరువు కర్త పేరిట కోతలు విధించకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టాలని అధికారం ఆదేశించారు. గన్ని బ్యాగుల కొరత నెలకొనకుండా చూడాలని నిర్దేశిత మిల్లులకు వెంటనే ధాన్యం తరలింపు కోసం లారీలు అందుబాటులో ఉండేలా ప్రణాళికబద్ధం గా కృషి చేయాలని తెలిపారు.

రైతులు నుండి ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ఆన్లైన్లో ట్యాబ్ ఎంట్రీలను పూర్తి చేయాలన్నారు. ఎక్కడ కూడా రైతులు ఇబ్బందులు పడకుండా అన్ని కేంద్రాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. పత్తి కనీస మద్దతు ధరకు కొనుగోలు జరుగుతున్నాయని అడిగి తెలుసుకున్నారు.

కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం శుద్ధి యంత్రాలను పరిశీలించి, అదనంగా శుద్ధి యంత్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కేంద్రాల వద్ద ఉన్న రైతులను కలిసి వారికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయని అడిగి కలెక్టర్ స్వయంగా తెలుసుకున్నారు. సన్నాలకు ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర క్వింటాలుకు 2320 రూపాయల తో పాటు బోనస్రూపంలో ప్రభుత్వం 500 రూపాయలు చొప్పున చెల్లిస్తుందని తెలిపారు. యాసంగి సీజన్లో అందుబాటులో ఉండే సాగునీటి వసతికి అనుగుణంగా అధిక దిగుబడిని అందించే పంటలను మేలు రకానికి చెందిన వంగడాలను విత్తుకోవాలని హితవు పలికారు. ఎలాంటి సందేహాలు ఉన్న వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల సలహాలు సూచనలు తీసుకోవాలని తెలిపారు. కలెక్టర్ వెంట జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ , సివిల్ సప్లై జిల్లా మేనేజర్ సంధ్యారాణి, డీసీ ఓ నీరజ, తదితరులు ఉన్నారు.





# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- **డీఎంహెచ్వో డాక్టర్ గోపాల్ రావు**
- **రేడియాలజీ, టీహబ్ ల సందర్శన**

**గవాక్షం, ములుగు :**

వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎన్.గోపాల్ రావు సూచించారు. బుధవారం డీఎంహెచ్వో ములుగు జిల్లా ఆసుపత్రిలోని పాల్గేటివ్, సైకయాట్రిస్ట్, అసంక్రమిక వ్యాధుల క్లినిక్, రేడియాలజీ హబ్, టీ హబ్లను సందర్శించారు. అనంతరం ములుగు మండలం జంగాలపల్లిలో మూడో రోజు నిర్వహించిన వైద్యశిబిరంను సందర్శించారు. ఈ సందర్భంగా డీఎంమెచ్వో గోపాల్ రావు మాట్లాడుతూ.. సిబ్బంది మెరుగైన సేవలు ప్రజలకు అందించాలని, రోగులను ఆప్యాయతతో పలకరిస్తూ వైద్య సేవలు అందించాలని తెలిపారు. వార్డులలోని రికార్డులను పరిశీలించి సమయానికి రిపోర్ట్స్ అందించాలని సిబ్బందిని ఆదేశించారు. గ్రామ ప్రజలు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని, ఆరోగ్య సమస్యలు ఉంటే శిబిరానికి వచ్చి పరీక్షించుకోవాలన్నారు. మూడవరోజు కూడా వైద్య బృందాలు గ్రామంలో పర్యటించి వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ఈరోజు వైద్య శిబిరంలో 145మందికి వైద్య సేవలు అందించగా 32 మంది నుంచి రక్త నమూనాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా శిశు సంరక్షణ, వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ రణధీర్, సైక్రియాటిస్ట్ డాక్టర్ నవ్రత, డాక్టర్ వైశాలి, డాక్టర్ నవ్య రాణి, ఇంచార్జ్ మాస్ మీడియా అధికారి సంపత్, అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.